**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:280 | మంగళవారం మే 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అందుకే.. విద్యాశాఖను నేనే పర్యవేక్షిస్తున్నా

– సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: విద్యా ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలమని, ఈ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను ఆయన

"విద్యావ్యవస్థలో తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది. 1969 తెలంగాణ ఉద్యమానికి అదే కారణం. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందించడం మా ప్రభుత్వ బాధ్యత."

"మేం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 60 రోజుల్లో పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించాం. 36 వేల మంది టీచర్ల బదిలీలను వివాదాలకు తావులేకుండా పూర్తి చేశాం."

- విద్యాశాఖకు నిధులు 15 శాతానికి పెంపు
- ఫిన్‌లాండ్‌కు 25 మంది టీచర్ల పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాహారం, బ్రేక్‌ఫాస్ట్ పథకం

2లో

**ముఖ్యాంశాలు**

- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు ప్రారంభం
- రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 11 వేల టీచర్ పోస్టుల భర్తీ
- 36 వేల మంది టీచర్ల బదిలీలు వివాదాలకు తావులేకుండా నిర్వహణ
- ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం
- విదేశాల్లో ఉత్తమ విద్యా విధానాల అధ్యయనం

రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి:

# కేంద్రమంత్రికి ఎంపీ లావు విజ్ఞప్తి



2లో..

# ఆయుష్ వైద్య సేవలు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం!




2లో..

# కొనసాగుతున్న అల్పపీడనం.. వారం రోజుల్లో ఏపీలో వర్షాలు

**నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని శ్రీలంక పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది.**



విశాఖ: నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని శ్రీలంక పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 48 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. అల్పపీడనానికి అనుబంధంగా 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని చెప్పారు. ఫలితంగా వారం రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. సోమవారం కోస్తా జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయని తెలిపారు. గడిచిన 24 గంటల్లో అల్లూరి జిల్లా పాడేరులో అత్యధికంగా 3.24 సెం.మీ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు.

# ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం



మిగతాది 2లో




## ఏ ఆకాంక్షలకీ రికార్డ్‌స్థాయి పోలింగ్‌లు!

భారత ప్రజాస్వామ్యం అంత సంక్లిష్టమైంది మరొకటి లేదు. అలాగే దాని విశిష్టతలకూ కొదవలేదు. అక్షరాస్యత, రాజకీయ చైతన్యం అంతంతమాత్రంగా ఉన్న భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కాదని 1950ల్లో ఎన్నో వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రజలందరికీ ఒకేసారి సమానహక్కులను కల్పించటం దుస్సాహసమనే విమర్శలూ వెలువడ్డాయి. అప్పట్లో చాలా సహేతుకం అన్పించిన ఆ వ్యాఖ్యానాలూ, విమర్శలూ కాలపరీక్షకు నిలవలేకపోయాయి. అక్షరాస్యత అంతంత మాత్రమే అయినా ప్రజలు ఓట్లు వేయటానికి ఉత్సాహం చూపారు. మొదటి సార్వత్రక ఎన్నికల్లో 46శాతం మంది ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఆనాటికి దేశంలో అక్షరాస్యత 15శాతానికి కాస్త అటూఇటూగానే ఉంది. స్వాతంత్ర్య ఉద్యమానికి సారథ్యం వహించిన చరిత్రతో కాంగ్రెస్ కీర్తి ఘనంగా వెలిగిపోతున్న నేపథ్యంలో కూడా ప్రజలు ఆనాడు రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. 489 స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌ను 364 చోట్లే గెలిపించారు. మిగతా స్థానాల్లో ప్రతిపక్ష పార్టీలకూ, స్వతంత్ర అభ్యర్థులకూ పట్టంకట్టారు. కాంగ్రెస్ పార్టీకి పడిన ఓట్లు 45 శాతం దాటలేదు. తొలి ఎన్నికల్లో 46శాతం మంది పాల్గొనటం కూడా అప్పట్లో ఒక రికార్డు. అమెరికా పౌరులు కూడా అంతటి రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించలేదు. 1948 నాటికే దాదాపు వందశాతం అక్షరాస్యతను అమెరికా సాధించింది. అయినా ఆ ఏడాది అక్కడ జరిగిన ఎన్నికల్లో 52శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. నిజానికి ఆనాటికి అక్కడ అన్నివర్గాల వారికీ ఓటువేసే హక్కుల్లేవు. రకరకాల కారణాలతో పలు రాష్ట్రాల్లో నల్లజాతీయులకూ, స్థానిక ఆదిమవాసులకూ, మహిళలకూ ఓటు హక్కును నిరాకరించారు. ఆ పరిమితులు ఉన్నా అక్కడి అక్షరాస్యతతో పోల్చితే ఓటింగ్ శాతం తక్కువేనని చెప్పాలి. ఏ రూపంలోనూ, ఏ వర్గానికీ ఓటుహక్కుని నిరాకరించని దేశంగా భారత్ 1950 నాటికి ప్రపంచంలోనే విశిష్టస్థానాన్ని సంపాదించింది.

వాగ్దానాలు చేసినట్లుగా జీవితాల్లో ప్రగాఢమార్పులను తీసుకురాలేని రాజకీయాలు ఉన్నచోట ప్రజల్లో కొంత నిరాసక్తత వ్యక్తంకావటం సహజం. కానీ ఆ నిరాసక్తతను కూడా ప్రదర్శించకుండా ప్రజలు ప్రతి ఎన్నికల్లో అధికంగా ఓటింగులో పాల్గొనటం మన దేశంలోనే బాగా జరుగుతోంది. ఇటీవల ముగిసిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతాలే అందుకు నిదర్శనం. సగటు పోలింగ్ 89.85 శాతం నమోదైంది. 2007-- 2026 మధ్య రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే పోలింగ్ గణనీయంగా పెరిగిన పరిస్థితే కనపడుతుంది. మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్ లాంటి చిన్న రాష్ట్రాల్లో మాత్రమే స్వల్ప తగ్గుదల కనపడింది. పెద్ద రాష్ట్రాల్లో పంజాబ్ మినహా ఎక్కడా ఈ పరిస్థితి లేదు. 2007లో జరిగిన పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో 76.04 శాతంగా నమోదైన పోలింగ్ 2022 నాటికి 72.15 శాతానికి తగ్గిపోయింది.

పోలింగ్ శాతాలనూ ఎన్నికల్లో పార్టీలు ప్రకటిస్తున్న వాగ్దానాలనూ చూస్తే ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. ప్రజల కోరికలూ ఆకాంక్షలూ పెరుగుతున్నాయి. వాటికి అనుగుణంగా పార్టీల వాగ్దానాలు, నగదు బదిలీల హామీలు అధికమవుతున్నాయి. కులం, మతం అనేవి టిక్కెట్ల పంపిణీలో, ఓటర్లను సమీకరించటంలో ఇంకా గట్టి పాత్రను పోషిస్తున్నా అవే ఎన్నికల ఫలితాలను నిర్ణయించే ప్రబలశక్తులుగా లేవు. నగదు బదిలీలు, సబ్సిడీలు, ఇళ్ల నిర్మాణాలు, స్థలాల కేటాయింపు లాంటివి ఓటర్లకు ప్రధానంగా మారాయి. వాటిని అధికంగా వాగ్దానం చేసే పార్టీల వైపు మొగ్గటం ఒక ప్రధాన ధోరణిగా 1990ల తర్వాత బాగా ఎక్కువగా కనిపిస్తోంది. సినిమా గ్లామర్ లాంటివి జనంలోకి చొచ్చుకువెళ్లటానికి తోడ్పడుతున్నా, ప్రజలు కోరుకునే ఉచితాలనూ సంక్షేమపథకాలనూ పెద్దఎత్తున అమలుచేస్తామని హామీలు ఇవ్వకుండా ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. తమిళనాడు ఎన్నికల్లో 108 స్థానాలు గెలుచుకున్న సినీ నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కూడా పెద్దఎత్తున ఆ తరహా హామీలను ఇవ్వాల్సి వచ్చింది. వాటిని నిజాయితీగా అమలు జరిపితే ఏడాదికే అక్కడ రూ.90వేల కోట్లు అదనంగా ఖర్చుపెట్టాలి. జనాకర్షక పథకాలతో ఖజానాలు ఖాళీ అవుతున్నాయనీ అప్పుల ఊబిలోకి ప్రభుత్వాలను నెట్టివేస్తున్నాయనీ ఆర్థికవేత్తలూ వ్యాఖ్యాతలూ ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా పార్టీలు వాటిని పట్టించుకునే స్థితిలో లేవు. అంతకంటే ముఖ్యంగా వాటిని తగ్గిస్తే ఉపేక్షించటానికి ప్రజలు సిద్ధంగా లేరు. తాత్కాలిక ఉచితాలతో వారెందుకు సరిపెట్టుకుంటున్నారు? దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించే పథకాలకు ఎందుకు ఆకర్షితులు కావటం లేదు? అని ప్రశ్నించుకుంటే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తున్న తీరునూ ప్రభుత్వాలు దాన్ని ప్రభావితం చేస్తున్న వైనాన్నీ లోతుగా పరిశీలిస్తే వీటికి కొంతైనా జవాబు దొరుకుతుంది. 1990ల తర్వాత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థల పాత్ర గణనీయంగా తగ్గిపోయింది. ప్రైవేటురంగంలో వ్యాపారాలనూ పరిశ్రమలనూ ఆరంభించటానికి ప్రభుత్వ అనుమతులు రావటం చాలా సులభమైంది. వాటికి చౌకగా భూములను కేటాయించటం, రాయితీ ధరలకు కరెంటు సరఫరా చేయటం, పన్నుల్లో మినహాయింపులు ఇవ్వటం, రుణాల వెసులుబాటును బాగా పెంచటం పెద్ద ఎత్తున మొదలయ్యాయి. ఇదే తరహా ప్రోత్సాహకాలను విదేశీపెట్టుబడిదారులకు కూడా కల్పించటం ఆరంభించారు. వీటన్నిటి ఫలితంగా ఆర్థికవృద్ధిరేటు బాగా పుంజుకుంది. 1990లకు ముందు ప్రభుత్వపరమైన అనేక కట్టడులతో, నియంత్రణలతో ఆర్థిక వ్యవస్థ ఆశించినంత వేగంగా కదలలేకపోయింది. ఉత్పత్తుల్లో వైవిధ్యం లేకుండా పోయింది. అందుబాటులో ఉన్న వస్తువులూ పరిమితంగా ఉండేవి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టటం చాలా ఆలస్యమూ అయ్యేది. ప్రపంచమార్కెట్‌లో లభ్యమయ్యే వస్తువుల్లో చాలా వరకూ దేశంలో దొరికేవి కావు. ఆర్థిక సంస్కరణలతో ఈ పరిస్థితి మొత్తం మారిపోయింది. ప్రపంచ మార్కెట్‌లో లభ్యమయ్యే వినియోగవస్తువులన్నీ ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనుగోలుచేసే మధ్యతరగతి సంఖ్యా బాగా పెరిగింది.

ఈ మార్పులన్నిటినీ అయిదు పదుల వయస్సు దాటిన వాళ్లందరూ ప్రత్యక్షంగా చూశారు. 1997 తర్వాత పుట్టిన జెన్--జీ తరానికి అంతకుముందున్న ఆర్థిక జీవితం గురించి పెద్దగా తెలియదు. ప్రతి విషయాన్ని స్మార్ట్‌ఫోన్ల ద్వారానే తెలుసుకునే వారికి సామాజిక మార్పులను గ్రహించే అవకాశం ఉండటం లేదు. విరామం లేకుండా వచ్చిపడే తాజా సమాచార భారాన్ని మోయటానికే సతమతమయ్యే తరానికి గతంలోకి తొంగిచూడటం కష్టమైన పనైపోయింది. సామాజిక మార్పులను క్రమపద్ధతిలో అర్థంచేసుకోవటం ఒకపట్టాన సాధ్యం కావటం లేదు.

అవగాహనలో పరిమితులు ఎన్ని ఉన్నా ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులు కొత్త వస్తువులను, కొత్త సేవలను పొందాలన్న తహతహలను జెన్--జీ తరంలో విపరీతంగా పెంచాయి. ఈ తహతహ నగర, పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. గ్రామాలను చుట్టుముట్టేస్తోంది. హుందాగా, సౌకర్యంగా జీవితాన్ని గడపటానికి అత్యవసరమైనవన్నీ అందులో ఉన్నాయి. ఒకప్పుడు పైవర్గాలే మొబైల్ ఎక్కువగా వాడేవారు. ఇప్పుడది అందరికీ అవసరమైన పరికరం అయిపోయింది. అది లేకపోతే అనేక సేవలూ, వస్తుపంపిణీలూ స్తంభించిపోయే పరిస్థితి వచ్చింది. అట్టడుగు వర్గాలకు కూడా స్మార్ట్‌ఫోన్ లేకపోతే ఉపాధి ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రైవేటు స్కూళ్లల్లో చదివి మంచి ఉద్యోగం సంపాదించాలన్న ఆకాంక్ష.. చిన్న వ్యాపారంలోనైనా కుదురుకుని పైకి ఎదగాలన్న కోరిక.. సొంత వాహనాన్ని పొందాలన్న తపన.. అట్టడుగు జెన్--జీ తరంలో కూడా బలంగా పాదుకున్నాయి. ఇలాంటి తపనలను తీర్చేందుకు తగిన ఆదాయాన్నీ ఉపాధినీ సమకూర్చేలా ప్రభుత్వ విధానాలు సమగ్రంగా ఉంటే ఎన్నికలప్పుడు విపరీత ఉచిత వాగ్దానాలను ఇవ్వాల్సిన పరిస్థితి తలెత్తేది కాదు. ఆర్థిక వ్యవస్థలో సంపద పెరుగుదల లేకపోవటం ఇక్కడ ప్రధాన సమస్యకాదు. ఆ పెరుగుదలలో సముచిత భాగం కిందివర్గాలకు చేరుకోకపోవటమే అసలు సమస్య. జాతీయాదాయంలో 58శాతం 10శాతం ప్రజల చేతుల్లోకి వెళుతోంది. దిగువనున్న 50శాతం ప్రజలకు దక్కేది 15శాతానికి మించటం లేదు. అలాగే దేశసంపదలో ఒక్కశాతం ప్రజల చేతుల్లో ఉన్నది చాలా ఎక్కువ. 40శాతం సంపద ఆ ఒక్కశాతం చేతుల్లో పోగుపడింది. గతంతో పోల్చితే 40శాతంగా ఉన్న మధ్యతరగతి ప్రజల జీవితాలు కొన్ని విషయాల్లో చాలా మెరుగుపడ్డాయి. దాన్ని కాదనలేం. కానీ పెరిగే జాతీయాదాయంలో వాళ్లు పొందే వాటా తగ్గిపోతోంది. 1980ల నాటికి జాతీయాదాయంలో వాళ్ల వాటా 44శాతం దాకా ఉంటే ఇప్పుడది 30 శాతానికి పడిపోయింది. సంపద వాటాలోనూ ఇదే పరిస్థితి ఉంది. మొత్తం దేశజనాభాను ఎగువ తరగతి (10శాతం), మధ్య తరగతి (40శాతం), అట్టడుగు తరగతి (50శాతం)గా విభజించి ఆదాయ, సంపదల్లో ఆ తరగతులకు ఎంతెంత దక్కుతోందో చెప్పటానికి వరల్డ్ 'ఇనీక్వాలిటీ లాబ్' పెద్ద కసరత్తే చేసింది. ఆ కసరత్తుతో ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. పెరిగే ఆదాయంలో, సంపదలో అట్టడుగు, మధ్యతరగతి ప్రజల వాటా తగ్గిపోవటాన్ని అరికట్టలేని స్థితికి దేశ రాజకీయ నాయకత్వం చేరుకుంది. మరోవైపు కోరికలు, ఆకాంక్షలు ఈ వర్గాల్లో సముచిత రీతిలో పెరుగుతున్నాయి.

ఉచితాలు, సబ్సిడీలు, నగదు పంపిణీలపై ఆశగా ఎదురుచూడటానికి ఇదే ప్రధాన కారణం. ప్రజాస్వామ్యంలో ఈ రెండు వర్గాలను ఉపేక్షించి రాజకీయాలు చేయటం సాధ్యంకాదు. పార్టీలు వివిధ తాయిలాలతో ఈ వర్గాలను తాత్కాలికంగా సంతృప్తిపరచటానికి ప్రయత్నిస్తున్నాయి. దీన్ని కూడా చెప్పినట్లుగా చేయలేని పరిస్థితికి క్రమేపీ ప్రభుత్వాలు చేరుకుంటున్నాయి. ఈ వైఫల్యం ఎటువంటి విపరిణామాలకు దారితీస్తుందో ఇప్పుడే కచ్చితంగా ఊహించలేం. హామీలను తీర్చలేని ప్రభుత్వాలను దించటానికీ, ఎక్కువ హామీలను ఇచ్చే పార్టీలకు పట్టం కట్టటానికీ ప్రజలు చాలా ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలింగ్ శాతమూ అందుకే పెరుగుతోంది. మరోవైపు ఎమ్మెల్యేలూ ఎంపీలుగా ఎన్నికవుతున్న వారిలో ఎగువతరగతికి చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. అసమానతలను సహేతుకస్థాయికి తగ్గించలేకపోవటానికి ఇదీ ఒక ప్రతిబంధకంగా మారింది. వర్గ ప్రయోజనాలను అధిగమించి వ్యవహరించటం అంత సులభం కాదు. ప్రకటించినట్లుగా ఉచితాలనూ నగదు పంపిణీ వాగ్దానాలనూ అమలుచేయాలంటే ఎగువతరగతి ఆదాయాలూ సంపదల్లో ఏదో విధంగా కోతలు పడాలి. అది చేయలేకపోవటం వల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగినంతగా ఆదాయాలు సమకూరటం లేదు. అప్పుల భారంతో పరిస్థితిని నెట్టుకురావటమూ వాటికి కష్టంగా మారింది.

## పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

మొదటి పేజీ తరువాయి

ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి. ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశా. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ నేతృత్వం ఉండటం మన అదృష్టం. దేశంలో స్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోంది. గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు.

## మోర్తాడ్‌లో రైతుల రహదారి ధర్నా

మంత్రులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. దొడ్డు రకం ధాన్యానికి గ్రేడ్ వన్ ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరన్న తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.వడ్ల కొనుగోళ్ల పక్రియ నత్తనడకన సాగుతున్నదని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పంటను అమ్ముకోవడానికి రైతులు నెలరోజులుగా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. మూడు రోజులుగా పలు కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించానని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడానికి రైతు నిరసన, ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించి కేంద్రాలు తెరిచే సరికి 15 రోజులు, గన్నీ బ్యాగులు వచ్చేసరికి వారం, కాంటా పెట్టేసరికి మరో వారం అన్నట్లుగా 20 రోజుల పాటు కావాలనే జాప్యం చేసిందని ఆరోపించారు. మద్దతు ధర రూ.2,390 ఉండగా ప్రభుత్వ జాప్యం భరించలేక రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యక్తులకు రూ.1,750 నుంచి రూ. 1900లకే అమ్ముకుంటున్నారని, దీంతో ఎకరాకు సుమారు రూ.15వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్‌మిల్లర్లు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని, తరుగు పేరుతో 40 కిలోలకు 5 కిలోల అదనపు వడ్లు (క్వింటాలుకు 12.5 కిలోలు) దోచుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఇది కేవలం 1.5 కిలోలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు. ల్గ÷తుల సమస్యలపై మాట్లాడేందుకు కలెక్టర్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడంలేదని, కనీసం స్పందించే తీరిక కూడా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ పాలసీలో భాగమేనని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణాకు లారీలను పెంచాలని, గన్నీ బ్యాగుల కొరత తీర్చాలని, తరుగును తగ్గించి, పాత పద్ధతిలోనే వడ్లు సేకరించాలని, దొడ్డు రకానికి గ్రేడ్ -1 రేటుతో పాటు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రైతులకు న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచలమైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయడానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. ఇలాంటి క్షణాలు జీవితాంతం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## అలా చెప్పడం ప్రధాని హోదాకు తగదు: మంత్రి పొన్నం

కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్ఆర్ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహా రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## ఖజానా ఖాళీ ఆరోపణల వేళ..

ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ (ఎఱయిఖఎ) ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన భాజపాను తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

చీలిక దిశగా అన్నాడీఎంకే?

సర్టిఫికేట్ మర్చిపోయి.. ప్రమాణస్వీకారం మిస్ అయిన మంత్రి కీర్తన..

టీవీకే విజయ్ నేతృత్వంలో ఆదివారం తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మే 13న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కోనుంది. మరోవైపు నేడు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. నిన్న మంత్రిగా ప్రమాణం చేసిన యువనేత కీర్తన.. నేడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌ను తీసుకురాకపోవడమే అందుకు కారణం. తర్వాత వెనక్కి వెళ్లిన ఆమె దానిని తీసుకొచ్చి, సమర్పించడంతో ఎట్టకేలకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు.

## భార్యను పశువులా చూడొద్దు: గృహహింస కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

నిందితుడు మద్యం మత్తులో దాడి చేశాడని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టు (ాబజూతీవఎవ జశీబతీ)లో వాదనలు వినిపించారు. నేలపైకి తోయడంతో ఇటుక తగిలి ఆమె తలకు గాయమైంది. ఆ తర్వాత కర్రతో కూడా దాడి చేసినట్లు ఆరోపణలున్నాయి. మరోవైపు నిందితుడు మూడు వివాహాలు చేసుకోగా.. న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాధితురాలు మొదటి భార్య. వాదనలు విన్న న్యాయస్థానం.. "మీరు మీ భార్యను ఎందుకు కొట్టాలనుకున్నారు..? ఇలాగే వేధిస్తే.. ఆమె మిమ్మల్ని వదిలి వెళ్లిపోతుంది. రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోండి" అంటూ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

## రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి: కేంద్రమంత్రికి ఎంపీ లావు విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ.. కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. సోమవారం కేంద్రమంత్రిని ఆయన కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. ఓడరేవుకు రైలు మార్గాన్ని కలపడం ద్వారా.. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన పెరుగుతుందని వివరించారు. సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయం, లాజిస్టిక్స్ రంగాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సికింద్రాబాద్- తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం, సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో స్టాపులు ఇవ్వాలని కోరారు. పల్నాడు నుంచి వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు ప్రస్తుతం ప్రధాన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు మధ్య విద్యార్థులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, కుటుంబాల రాకపోకలు పెరుగుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని.. విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రమంత్రిని ఎంపీ కోరారు. ప్రతిపాదిత ఈ సర్వీసు ప్రయాణ సమయాన్ని తగ్గించి, రెండు ప్రాంతాల మధ్య హై-స్పీడ్ రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. తన ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభ్యర్థనలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## ఆయుష్ వైద్య సేవలు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆయుష్ వైద్య సేవల్లో నాణ్యత మరింత పెంచేందుకు, గుర్తింపు లేని వైద్యులకు కళ్లెం వేసేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంప్రదాయ ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యూనాని, నేచురోపతి వైద్యానికి ప్రాచుర్యం తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-2022కు సవరణ చేసే బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారు. త్వరలో కొత్త విధివిధానాలు రాబోతున్నాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విధివిధానాల రూపకల్పన కోసం మూడు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. టెక్నికల్, ఎక్స్‌పర్ట్స్, స్టేక్ హోల్డర్స్ కమిటీలు వేశారు. ఒక్కో కమిటీలో ముగ్గురు అధికారులు, సీనియర్ వైద్యులు, నిపుణులు ఉంటారు. ఈ కమిటీలు ఆయుష్ వైద్య రంగ నిపుణులు, ప్రజల్ని భాగస్వామ్యం చేసి వారి సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని ఈ నెలాఖరులోగా నివేదిక సమర్పించనున్నాయి. విధివిధానాల రూపకల్పన కోసం కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ అంశాలను కమిటీలు పరిశీలిస్తాయని ఆయుష్ విభాగం ఇన్‌ఛార్జి డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. కొత్తగా వచ్చే నిబంధనల ప్రకారం క్లినిక్‌లు, ఆసుపత్రులు ఆయుష్ శాఖ నుంచి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాల్సి ఉంటుంది. విద్యార్హతలు కలిగిన వారి ద్వారా మాత్రమే ఆయుష్ వైద్య సేవలు ప్రజలకు అందుతాయి.

## ఆర్మూర్ సొసైటీకి తాళం

### ధాన్యంతరలించక పోవడంపై రైతుల నిరసన

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సొసైటీ పరిధిలోని రాంపూర్ గ్రామంలో నెలరోజులుగా ధాన్యం కోసి కల్లాల్లో వేసి తూకం చేసిన కూడా లారీల కొరతతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాంపూర్ గ్రామస్తులు ఆర్మూర్ సొసైటీకి సోమవారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సొసైటీ నిర్వాహకులు లారీ యజమానులతో కుమ్మక్కై లారీలను తమ గ్రామానికి పంపడం

లేదని, మిగతా గ్రామాలకు ప్రతీరోజు ఒకటి, రెండు లారీలను పంపుతూ ధాన్యం సేకరిస్తున్నారని, తమ గ్రామం పై వివక్ష ఎందుకు చూపిస్తున్నారని సొసైటీ చైర్మన్ ని నిలదీశారు. ధాన్యం రోజుల తరబడి కల్లాల్లో ఉండడం వల్ల తరుగు రూపంలో క్వింటానికి 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలను పంపి కొరతను తీరుస్తానని నిర్వాహకులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి రెండు రోజులలో లారీలను తీసుకొని రాకుంటే ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తులము అందరం కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# బెదిరింపులు ఆపి కూలీ రేట్లు పెంచాలి

**---దాసరి పాండు బిల్డింగ్ అండ్ అదర్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భువనగిరి:-పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని బిల్డింగ్ అండ్ అదర్ వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని సిఐటియు భవనిర్మాణ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని పనులు ఆపి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా భవన నిర్మాణ కార్మికులుగా భువనగిరి జిల్లా పరిసర గ్రామాల్లో భువనగిరి పట్టణంలో ఉన్న అనేకమంది ప్రజలు ఉపాధి కోసం పట్టణంలోని జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద అడ్డాకు వచ్చి నిలబడుతున్నారు పనులు చేస్తా ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తమ పని చేయించుకుంటున్న మేస్త్రీలు కూడా పట్టించుకోవడం లేదని కనీసం వెల్ఫేర్ బోర్డు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న బోడి నుండి వచ్చే సంక్షేమ పథకాలు కూడా మేస్త్రీలు ఇప్పియ్యడం లేదని,రోజు రోజుకు ధరలు పెరుగుతా ఉన్నా పాత కూలి రేట్ల ప్రకారమే పనిచేయాలని మేస్త్రీలు బెదిరించడం జరుగుతున్నది.ఈ విధానం సరి కాదని,అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన కూలీలతో కూడా ఎవరు ఏమి చేయలేరు అని,శ్రమకి తగ్గ కూలి ఇవ్వకుండా తక్కువ కూలి చెల్లిస్తూ శ్రమను దోచుకుంటున్నారని,ప్రభుత్వం మేస్త్రీలు కలిసి రోజువారి కూలీ కూలి పని చేసే కూలీలను కూలీలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మేస్త్రిర్లు చిత్తశుద్ధితో చేసి చిత్తశుద్ధితో ఆలోచించి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని,వెల్ఫేర్ బోర్డు కార్డు ఇప్పించాలని,సంక్షేమ బోర్డు నుండి వచ్చే కార్డును కూడా ఇప్పించాలని,అడ్డా వద్ద మంచినీళ్ల సౌకర్యం వెయిటింగ్ హాలు మహిళలకు సౌకర్యాలు కల్పించాలని,రోడ్డుపైన అధికారుల వేధింపులు ఆపాలని,వెంటనే మేస్త్రిర్లు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాయ కృష్ణ,నాయకులు ప్రసాదు,సోములు,ఎల్లయ్య,ఐలయ్య,లక్ష్మయ్య,చంద్రకళ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ"

**•సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



తలకొండపల్లి పట్టణ కేంద్రంలో గత 20 రోజులుగా నిరంతరంగాఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి - ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒటాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో..నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా.. విద్యార్థులను ఉద్దేశించి సుంకిరెడ్డి .మాట్లాడుతూ..ఉద్యోగం కోసం ప్రయత్నించే ప్రతి యువకుడి వెనుక ఒక కుటుంబం కల ఉంటుంది,ఆ కల నెరవేరాలంటే కేవలం కోచింగ్ తో పాటు,నిరంతరం చదవడం,పరీక్షలపై అవగాహన పెంచుకోవడం,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం చాలా అవసరం అని తెలిపారు,చాలా మంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు,వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉండడం చాలా అవసరం,అందుకే అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా స్టడీ మెటీరియల్ అందిస్తున్నాం పేర్కొన్నారు,పోలీస్ ఉద్యోగం అనేది కేవలం వ్యక్తిగత విజయమే కాదు... కుటుంబానికి గౌరవం తీసుకువచ్చే బాధ్యతాయుతమైన స్థానం,అందుకే ప్రతి అభ్యర్థి సమయపాలన, క్రమశిక్షణ అలవాటు చేసుకుని లక్ష్యంపై దృష్టి పెట్టాలి,కష్టపడిన వారికి తప్పకుండా మంచి ఫలితం వస్తుంది అని అందరూ కూడా ఈ ఉచిత పోలీస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకుంటూ,ఈ శిక్షణ శిభిరం నుండి ప్రతి ఒక్కరు కూడా ఉద్యోగం సాధించి 100 శాతం శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని మాట్లాడుతూ...

ఉచిత శిక్షణ కేంద్రంలో మెటీరియల్ పంపిణీ చేసి,మాకు మరింత తోడ్పాటును అందిస్తూ,ప్రోత్సహిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,గ్రామీణ యువత కోసం నిరంతరం అన్ని రకాల వనరులు అందుబాటులోకి తెస్తూ శిక్షణ శిబిరాలను విజయవంతంగా కొనసాగిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కృషిని మేము ఎల్లపుడు గుర్తుంచుకుంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ..లెక్చరర్స్ బృందంతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా జంతువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్పీ రోహిత్ రాజు

జనసముద్రం న్యూస్

ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:11




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వివరించారు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని అన్నారు జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు 03 అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశు సంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు

జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని వ్యక్తిగత దాడులు గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని మత పెద్దలు యువతకు శాంతి సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు

సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు అసత్య ప్రచారాలు ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు ప్రతీ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు

# ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం అతి త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి

**•ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి వినతి పత్రం అందజేత**

**•మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**

జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:



మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ పట్టణంలో రైల్వే వంతెన నిర్మాణం అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ పట్టణంలో జరుగుతున్న రైల్వే వంతెన నిర్మాణం పనుల నిమిత్తం రావాల్సిన నిధులు కొద్దీ రోజుల క్రితం మంజూరు కాగా ఇప్పటి వరకు నిర్మాణం పనులు మొదలు పెట్టాలని,కావున సంబంధిత కాంట్రాక్టర్ తో పనులు ప్రారంభం చేసి,అతి త్వరలో నిర్మాణం పూర్తి వంతెన ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని,మేడ్చల్ నియోజకవర్గం డీసీసీ అధ్యక్షులు మరియు ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కూడా సంబంధిత కాంట్రాక్టర్ కి పనులు త్వరగా ప్రారంభించలని సూచించారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ సర్పంచ్ డక్కి రమేష్,మాజీ డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షులు నాగరాజు,నాయకులు సల్మాన్ రాజ్,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**•పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**•వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలిజిల్లా కలెక్టర్ అంకిత్**

జనసముద్రం న్యూస్

ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:11



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు

ముందుగా జూలూరుపాడు మండలం దండు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు రూ2 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాలుర మరుగుదొడ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి గుంత తవ్వి పనులను ప్రారంభించారు పాఠశాలల్లో పరిశుభ్రత మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అనంతరం పాపకొల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అక్కడ చేపట్టనున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థులు శిబిరాల్లో చురుకుగా పాల్గొంటూ కొత్త విషయాలు నేర్చుకోవాలని ప్రోత్సహించారు ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని పూజితను జిల్లా కలెక్టర్ అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు

జూలూరుపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా అధికారులు వేసవి శిబిరంలో విద్యార్థులకు మ్యూజిక్ డాన్స్ పెయింటింగ్ కంప్యూటర్ స్కిల్స్ బేసిక్ కోడింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ స్పీడ్ మాథ్స్ క్రీడలు యోగా తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల సంఖ్య నిర్వహణ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు విద్యతో పాటు కళలు క్రీడలు సాంకేతిక నైపుణ్యాలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల ప్రతిభా వికాసం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని విద్యా వారోత్సవాల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు బోధనా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంఈఓ సర్పంచులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు ఎస్కే మీరా సాహెబ్ సంబంధిత

# రైతుల పక్షాన పోరాడుతా

**---మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని రేవనపల్లి,గోస్కొండ,భీమనపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రాలకు నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు కాంట చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.తూకం పేరిట 42 కిలోలు ధాన్యం బస్తాన్ని ధాన్యం కాంట వేస్తూ రైతుల కష్టాన్ని రైస్ మిల్లులు యాజమాన్యాలు దోచుకుంటున్న,ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తుందని ఆయన తెలిపారు.లారీలు కాంటా పేరిట బస్తకు రూపాయి వస్తువులు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు ఇప్పటివరకు వారి విషయంలో జోక్యం చేసుకోకుండా కొనసాగించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పడ్డ లారీల సమస్యతో పాటు రైస్ మిల్లుల యాజమాన్యం వైఖరిని మార్చి వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ సమస్యలను వివరించి రైతుల పక్షాన పోరాడేందుకు కేసిఆర్,కేటీఆర్ నాయకత్వంలో హైవేని దిగ్బంధం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నగ్రామీణ సమ్మెకు సహకరించండి

**---తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భువనగిరి:-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి - జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని,ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే 15న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మె (బంద్) కార్యక్రమానికి సహకరించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సమ్మె" నోటీసును సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ,జిల్లా ఉపాధ్యక్షులు,చీమల కొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య లు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ సంపదలో కీలక పాత్ర పోషిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఉపాధి హామీ కార్మికులు మోడీ తీసుకొచ్చిన జిరాంజి చట్టం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.కొత్త కొత్త జీవోలతో గత చట్టంలో ఉన్న అనేక హక్కులను కూడా తొలగించారని అన్నారు.ఉపాధి కార్మికుల సమస్యలు అన్ని ఇన్ని కావని పనికి పోతే ఎంత కూలి వస్తుందో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని,చేసిన పనికి ఎప్పుడు డబ్బులు వస్తాయో కూడా తెలియక తమ కుటుంబాల పోషణ భారంగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులతో పాటు సిబ్బందికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని,ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 800 ఇవ్వాలని,రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసి ఈ- కేవైసీ విధానాన్ని రద్దుచేయాలని,పని ప్రదేశంలో తాగడానికి మంచి నీళ్లు,నీడ కోసము టెంటు,మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించాలని,విబి - జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి,పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని,పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని,కార్మికులందరికి బీమా సౌకర్యం కల్పించాలని,కూలీలకు పారా,తట్ట,గడ్డపార,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వము 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వము 40 శాతం నిధులు ఇవ్వాలని తెచ్చిన జీవోలు రద్దుచేసి కేంద్ర ప్రభుత్వమే 90% నిధులు కేటాయించాలని,పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పనులను కల్పించి పేదలకు ఉపాధి కల్పించాలనే డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 15న నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మెలో ఉపాధి హామీ కార్మికులు లక్షలాదిగా పని బంద్ చేసి పాల్గొనాలని వారు కోరారు.

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ ఎల్ కన్వెన్షన్ లో ఘట్కేసర్ సర్కిల్ జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి సతీమణి కీర్తిశేషులు మారం విజయలక్ష్మి దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులుఅర్పించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో మారం లక్ష్మారెడ్డి.సింగిరెడ్డి రామిరెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,పలుగుల మాధవ రెడ్డి,మేకల నర్సింగ్ రావు,రేసు లక్ష్మారెడ్డి,కొమ్మిడి రాఘవరెడ్డి,బండారి ఆంజనేయులు గౌడ్,బేతాళ నర్సింగ్ రావు,చందుపట్ల వెంకటరెడ్డి,మందాడి శ్రీనివాస్ రెడ్డి,బొంత సుధాకర్,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి,సామల సందీప్ రెడ్డి,జేఏసీ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా,ఎండి సిరాజ్,ములుగురం జంగయ్య,వెంకట్ రెడ్డి,కొంతం అంజిరెడ్డి,చందుపట్ల లక్ష్మారెడ్డి,మారం లక్ష్మారెడ్డి కుటుంబసభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కలెక్టర్......

- కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో......
- రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు....
- కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ వరి కొనుగోలు కేంద్రం....
- సత్య సాయి రైస్ మిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 11( జన సముద్రం న్యూస్):-**
రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని



కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తుకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.
సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్య సాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి, సొసైటీ చైర్మన్ మనోహర్, సీఈవో కృష్ణ, కొల్చారం మండలం సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఫ్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


# వరిగుంతం గ్రామంలో గ్రామసభకు సర్పంచ్ గెర్హాజరు....

●సర్పంచ్ వైఖరి పై వార్డు సభ్యులు ,గ్రామస్తుల ఆగ్రహం...

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 11( జన సముద్రం న్యూస్):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై గ్రామస్థులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం వరిగుంతం లో జరిగింది. సోమవారం ఉదయం గ్రామసభ నిర్వహించనున్నట్లు సాటింపు వేయడం తో గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ వీరేశం తదితరులు హనుమాన్ మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అయినప్పటికీ సర్పంచ్ గ్రామంలోనే ఉండి గ్రామ సభకు రాలేదు. సర్పంచ్ గ్రామపంచాయతీ పనులు తన ఇష్టం ఉన్న పద్ధతిలో చేస్తున్నట్లు వార్డు సభ్యులు గ్రామసభలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడం పై సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆరోపించారు. వెంటనే సర్పంచ్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని గ్రామాభివృద్ధి విషయంలో పంచాయతీ నిధుల ఖర్చుల విషయంలో వార్డు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.



**- డిపిఓ కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....**

గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పై చర్య తీసుకోవాలని డిపిఓ కు మరియు జిల్లా కలెక్టర్ కు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి,ఉప సర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ లు అకంగారి శ్రీధర్ గౌడ్, నీరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్, సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్ ,మాజీ అధ్యక్షులు గుడాల నరసింహులు, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ, ఎండి సాజిత్ ఖాన్, గ్రామ పెద్దలు ఆకుల పెంటయ్య, జోగిపేట విట్టల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం.హైదరాబాద్ జాతీయ రహదారి రోడ్డు పనులు పున ప్రారంభం

●హర్షం వ్యక్తం చేసిన కేఎన్ఆర్ సేవా దళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్హెచ్--765) రహదారి విస్తరణ, బీటీ పనులు గత నెలన్నర రోజులుగా నిలిచిపోవడంతో, వాహనదారులు, ప్రయాణీకులకు ప్రాణసంకటంగా మారింది.
ఆమనగల్లు పట్టణ కేంద్రంతో పాటు హైద్రాబాద్ రోడ్డులోని కాటన్ మిల్లు వరకు బిటిని తవ్వి గోతులను అలాగే వదిలేయడంతో, ప్రతి అడుగు ప్రమాదానికి ఆహ్వానంగా మారి ఇప్పటికే ఒకరు దుర్మరణం చెందగా అనేకమంది గాయపడ్డారు.
రోడ్డు పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస హెచ్చరిక



బోర్డులు, రిఫ్లెక్టర్లు, రాత్రి లైటింగ్ లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారింది. రాత్రి వేళల్లో గోతులు కనిపించక వాహనాలు అదుపుతప్పి క్షణాల్లోనే ప్రమాదాల బారిన పడుతున్నాయి. మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీకొనే ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి.
"పనులు మొదలు పెట్టడం మాత్రమే కాదు... పూర్తి చేయడం కూడా బాధ్యతే"అభివృద్ధి అంటే ప్రాణాలను పణంగా పెట్టడం కాదు" అంటూ ఇటీవలే కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా జాతీయ రహదారి అధికారుల ఉదాసీనతపై తీవ్రంగా స్పందిస్తూ "అభివృద్ధి పేరుతో రోడ్లు తవ్వడం కాదు.ప్రజల ప్రాణాలను కాపాడేలా పూర్తి చేయడం నిజమైన అభివృద్ధి. గుంతలు పూడ్చని ప్రతి క్షణం ఒక ప్రమాదానికి కారణం అవుతోంది" అని పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన అధికారులు
ఆమనగల్లు పట్టణ సమీపంలో తవ్వీ వదిలేసిన బీటీ నిర్మాణపనులను సోమవారం ప్రారంభించడంతో స్థానికులతో పాటు వాహనదాదులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.
కెఎన్ఆర్ సేవాదళం వెలుగెత్తిన ప్రజా సమస్యపై తక్షణమే స్పందించి. రక్షణ చర్యలు చేపట్టిన సంబంధిత అధికారులకు,
డి ఈ,తెలంగాణ రాష్ట్ర. ఇంజనీరింగ్ నేషనల్ హైవే .హర్శనికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# నిరుపేదలకు నీడనిచ్చే ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం

●సర్పంచ్ సిద్ధగొని రమేష్ గౌడ్

**వెల్దండ,మే,12(జనసముద్రం న్యూస్)**
మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సిమెంటు అందజేశారు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో అజిలాపూర్ గ్రామా సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్,కేశమోని శంకర్ గౌడ్ కు ఇంటి నిర్మాణానికి సిమెంట్ బస్తాలను అందజేశారు, అనంతరం సర్పంచ్ సిద్ధగోని రమేష్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణం మధ్యలో ఆపేసిన నిరుపేద కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని అన్నారు, అలాగే ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని, గ్రామంలో ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇండ్లు పూర్తిచేసేందుకు ట్రస్ట్ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ట్రస్ట్



సేవలను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన కోట శంకర్ తాను జైపూర్ మండలం ఇందారం గ్రామ శివారులో భూమిని గత 10 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశానని, తన పేరిట జమాబంధీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన అయ్యోరి లిఖిత తాము జీవనోపాధి కొరకు డ్రైవర్ వృత్తిలో టాక్సీ నడుపుకుంటున్నామని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో



ఎల్3 లో ఉన్న తమ వివరాలను ఎల్1లో చేర్చి ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామానికి చెందిన కారుకూరి మల్లయ్య వృద్ధులమైన తమ ఆస్తులను పిల్లలు అక్రమంగా వారి పేరిట పట్టా మార్చుకుని తమను ఇంటి నుండి వెల్లగొట్టారని, ఈ విషయమై స్పందించి అట్టి పట్టాలను రద్దుచేసి భూములను తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం మల్లిడి గ్రామానికి చెందిన పుల్లూరి చంద్రశేఖర్ తాను గ్రామపంచాయతీ పరిధిలో క్రిమిటోరియం పనులు చేశానని, డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం లంబడి తండా (ఓ) గ్రామానికి చెందిన బానోత్ రాజేష్ పాత



గ్రామపంచాయతీ నుండి తమ గ్రామం వేరు అయినందున రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం చిర్రగుంట గ్రామానికి చెందిన వోడ్నాల కొమురయ్య తమ వ్యక్తిగత భూములో అనుమతి లేకుండా చేపట్టిన సిసి రోడ్ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026:**
ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు, రుసుములు, చెల్లింపులపై రాయితీ, దరఖాస్తుల పరిష్కారం కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జూలై 31వ తేదీ వరకు ఎల్.ఆర్.ఎస్. రుసుములు, చార్జీల చెల్లింపుపై 25 శాతం రాయికి అవకాశం కల్పించిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెండింగ్ లో



ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కార్యాలయ పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, దరఖాస్తుదారులు 08736-250501 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బండి సంజయ్ కి రేవంత్ సర్కారు అండ

- -భగీరథ్ ను కేసు నుంచి తప్పించేందుకు కుట్రలు
- -ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులైనా అరెస్టు చేయరా...
- -మంత్రుల కొడుకులకు ఒకన్యాయం ఇతరులకు ఒక న్యాయమా...
- -వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలి
- -హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**జనసముద్రం న్యూస్ కోహెడ, మే 11 (కోహెడ ప్రసాదరావు)**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తూ ఆయన కొడుకు భగీరథ్ ఫోక్సో కేసును నీరుగార్చే కుట్రలు జరుగుతున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన భగీరథ్ పై బాధితుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన బాలికతో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పోక్సో కేసు కాకుండా సాధారణ కేసు నమోదు చేసి కేసు మొత్తాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రుల కొడుకుల కైతే ఒక న్యాయం... ఇతరులకు మరొక న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. వెంటనే బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. భగీరథ్ కేసులో ఇంకా జాప్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామని సతీష్ కుమార్ హెచ్చరించారు.

# గీత వృత్తిదారుల సంక్షేమమే ధ్యేయం

కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడు మట్ట మదన్ గౌడ్



**వెల్దండ,మే,12(జనసముద్రం న్యూస్)**
మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో బుధవారం జరిగిన కల్లు గీత సహకార సంఘ ఎన్నికలలో వెల్దండకు చెందిన మట్ట మదన్ గౌడ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అబ్కారి సహకార సంఘాల ఇన్స్పెక్టర్ యాదగిరి యాదవ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు, ఉపాధ్యక్షులుగా మట్ట విష్ణు గౌడ్,కార్యదర్శిగా కృష్ణయ్య గౌడ్, డైరెక్టర్ గా నిరంజన్ గౌడ్ ఎన్నికయ్యా, ఇన్స్పెక్టర్ యాదగిరి యాదవ్ నూతన అధ్యక్షుడు మదన్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు, అనంతరం మదన్ గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం, తరతరాలుగా వస్తున్న కులవృత్తిని కాపాడుకుంటూనే ఆధునిక పద్ధతులో అభివృద్ధి చేస్తాం అన్నారు, ప్రభుత్వం గౌడ కులస్తుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను చివరి లబ్ధిదారుడికి అందేలా కృషి చేస్తాం అన్నారు, అలాగే నిరా కేఫ్లు, గీత కార్మికులబీమా,పెన్షన్లు అర్హులు అందరికీ వచ్చేలా చూస్తామన్నారు, అలాగే సంఘాన్ని బలోపేతం చేసి సభ్యులందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు, ఈ కార్యక్రమంలో మట్ట వెంకటయ్య గౌడ్,మట్ట కృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026: రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, రామారావుపేట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జైపూర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. గతం కంటే కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుందని, లారీలు, హమాలీ సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు.





రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలో గుర్తించిన గోదాములకు తరలించి నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లుల ద్వారా ధాన్యం ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు.రామారావుపేట గ్రామంలోని చెరువు మత్తడి పరిశీలించిన అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ ల ప్రకారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జనగణన ఆధారంగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని సందర్శించారు. వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా వేసవి శిబిరంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ మద్దతి గృహాలను విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, భోజనశాల వంటి సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తూ సకాలంలో విద్యార్థులకు ఆహార అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడ రంగంలో రాణించాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026: మంచిర్యాల జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసు రామ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ లతో కలిసి ఆహార



భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతి నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల క్రింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో ష్ట్రజూం://టశీంఎశీం.టంయిఖఱ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం తర్వాత అంగన్వాడీలలో ఆహార నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత త్రైమాసికంలో మొత్తంగా 4 కేసులు నమోదు కాబడి 95 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఆహార భద్రత విషయంలో తప్పులను పునరావృతం చేస్తే ఆహార సంబంధిత లైసెన్స్ క్యాన్సల్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

- తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి





అధికారుల వివరాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, మ్యాపింగ్ ప్రక్రియపై వారి అనుమానాలను నివృత్తం చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫారం-6, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సిబ్బందికి ప్రజలు సహకరించాలి

- జనగణనలో భాగంగా నేటి నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన
- జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 11

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జనగణన 2027 మొదటి దశలో భాగంగా నేటి నుండి జూన్ 9 వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ చేసే సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.

జనగణన మొదటి దశలో భాగంగా సిరిసిల్ల పట్టణం లోని సుభాష్ నగర్ లో ఎన్యూమరేటర్లు ఇండ్ల గణన కోసం చేస్తున్న మ్యాపింగ్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని గణాంకాల రూపకల్పనకు సమగ్ర, ఖచ్చితమైన వివరాలను ప్రజలు అందించి జనగణన సిబ్బందికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈరోజు నుండి 3 రోజుల పాటు ఇండ్ల గణన కోసం బ్లాక్ వారీగా మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తదనంతరం ప్రతీ ఇంటి నుండి వివరాలు సేకరించడం



జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 173 మంది సూపర్ వైజర్లు 1025 మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ అందించామని ఎన్యూమరేటర్లకు ఫోటో, క్యూ ఆర్ కోడ్ తో కలిగిన గుర్తింపు కార్డులు అందించడం జరిగిందని దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. వారు అడిగే 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సహకరించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.పరిశీలనలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు

## కల్లు గీత సహకార సంఘం అధ్యక్షుడు మదన్ గౌడను సన్మానించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

వెల్దండ,మే,12(జనసముద్రం న్యూస్)

వెల్దండ గ్రామ కల్లుగీత సహకార సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన మట్ట మదన్ గౌడ్ ను సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మదన్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ యాదవ్, ఉపసర్పంచ్ శ్రీను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



## ఎల్కతుర్తిలో రోడ్డు ప్రమాదం.. వెటర్నరీ హాస్పిటల్ అటెండర్‌కు గాయాలు

ఎల్కతుర్తి మే 11(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం సుమారు 7:15 గంటలకు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఎల్కతుర్తి వెటర్నరీ హాస్పిటల్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న కనుకయ్య నడుచుకుంటూ వెళ్తుండగా వేగంగా వచ్చిన బైకు ఢీకొట్టింది.దీంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయి గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించినట్లు సమాచారం.అనంతరం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి





జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 11;

మాచర్ల నియోజకవర్గం ప్రజలకు, వెల్దుర్తి మండల ప్రజానీకానికి, ఆంజినేయ స్వామి వారు కొలువై ఉన్న శిరిగిరిపాడు గ్రామ ప్రజలకు మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి హనుమజ్జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శిరిగిరిపాడు లోని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి దీవెనలు, ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## జగన్నాధపురంలో ఘనంగా 'గ్రామ దర్శిని 2.0'.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారక తిరుమల మండలం జగన్నాధపురం గ్రామంలో "గ్రామ దర్శిని 2.0" కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, గ్రామ అభివృద్ధిని సమీక్షించేందుకు మరియు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల కూటమి పాలనలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో జగన్నాధపురం గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. గ్రామంలో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధిని వివరిస్తూనే, రాబోయే రోజుల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ దర్శిని" ప్రధాన ఉద్దేశ్యం ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడమేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ దర్శిని సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి మరియు మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, జడ్పీటీసీ శ్యామ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ కంపసాటి రామకృష్ణ, ముత్తింటి సత్యనారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వంశీ, మండల ఐటీడిపి అధ్యక్షులు ఏపూరి కిషోర్, కార్యదర్శి సిహెచ్ నరేష్, గ్రామ సచివాలయ సిబ్బంది , స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర దేవుడా.. మా మొర ఆలకించవా...

# ద్వారకాతిరుమల రహదారి విస్తరణపై పన్నెండేళ్ల

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా గత పుష్కరాల సమయంలో మంజూరైన నాలుగు వరుసల రహదారి పనులు పన్నెండేళ్లు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. "పుష్కర దేవుడా.. నీవైనా మా మొర ఆలకించవయ్యా" అంటూ స్థానిక గ్రామస్తులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ద్వారకాతిరుమలకు వెళ్లే 17 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని నిర్మించేందుకు గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో పోలసానిపల్లి, పంగిడిగూడెం, తిమ్మాపురం వంటి గ్రామాల్లో ఎంతో మంది పేదలు తమ ఇళ్లను వదులుకున్నారు. అయితే, అత్యంత కీలకమైన ద్వారకాతిరుమల గుడి సెంటర్ వద్ద మాత్రం సుమారు 400 మీటర్ల మేర పనులు నిలిచిపోయాయి. రహదారి



వెడల్పునకు అవసరమైన ఆర్‌డబి స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో, ట్రాఫిక్ సమస్య జటిలమై యాత్రికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకున్న స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పై నియోజకవర్గ ప్రజలు భారీ ఆశలు



పెట్టుకున్నారు. యువనేత చొరవ తీసుకుంటేనే ఈ 400 మీటర్ల రహదారి విస్తరణ పూర్తవుతుందని గ్రామస్తులు నమ్ముతున్నారు. "2027 పుష్కరాల నాటికైనా ఈ రోడ్డు విస్తరణ పూర్తవుతుందా? లేక మరో 12 ఏళ్లు అంటే 2039 వరకు వేచి చూడాలా?" అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే పాలకులు స్పందించి, ఆక్రమణలను తొలగించి, పెండింగ్‌లో ఉన్న ఈ రహదారి పనులను పూర్తి చేయాలని, తద్వారా క్షేత్ర అభివృద్ధికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

# సంగారెడ్డిలో 50మంది చిన్నారులకు సైకిల్స్ పంపిణీ చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని 50 మంది చిన్నారులకు సోమవారం రోజు జగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ వేసవి సెలవుల్లో ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులకు సూచించారు. ఎండలో సైకిల్స్ తొక్కవద్దన్నారు. తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిల్స్ పంపిణీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 320 సైకిల్స్ పంపిణీ పూర్తయింది. మరో 600సైకిల్స్ పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

**•ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులను మెరుగు పరిచేందుకు, వారికి మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ పమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాలుగా మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, లేబర్ కమిషనర్ దాసరి హరి చందన, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ సెక్రెటరి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో వేతనాల సవరణ శాస్త్రీయంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాల్లో అమలవుతున్న కనీస వేతనాల విధానాలను కమిటీ కూలంకషంగా పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా తీసుకురానున్న నూతన 'లేబర్ కోడ్' (ఝుఎశీబతీ జశీసవ) అంశాల ప్రభావం ఎలా ఉండబోతోందనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికుల వేతనాలను కేవలం అంకెల్లో కాకుండా, వారి వాస్తవ అవసరాలకు అనుగుణంగా సవరించాలని కమిటీ నిర్ణయించింది. ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు ఉండాలని కేబినెట్ స్ కమిటీ నిర్ణయించింది. దేశంలోని అత్యుత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం ధృఢ సంతకల్పంతో ఉందని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయ పడింది. తెలంగాణను కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయడ్డారు. త్వరలోనే అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరించి, కార్మికులకు మేలు చేకూర్చే విధంగా కనీస వేతనాల సవరణపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 11, 2026:**

జనగణన 2027లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని



తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని



తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, గృహ జాబితా కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి సి పి ఓ సంపత్, జన గణన అధికారులు హరిప్రసాద్, కృష్ణ, ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవగ్రహ ప్రతిష్ట

**జనసముద్రం న్యూస్ కోహెడ, మే 11:**



( కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా వైభవంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం గణపతి పూజ, నవగ్రహ విగ్రహాలకు స్నాపనము, జలాధివాసం, పుష్పలాధివాసాల పూజలతో శుద్ధి కార్యక్రమాలను నిర్వహించి ,అనంతరం నవగ్రహాలను భక్తుల హర్షధ్వానాలు, పండితుల వేదమంత్రోత్సవాలు మధ్య ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ డాక్టర్ రామక మోహన్ శర్మ వైదిక నిర్వహణలో బ్రహ్మశ్రీ రఘురామ శర్మ తదితర పండితులు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పుర ప్రభకులు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా సమీకృత కార్యాలయం ప్రజావాణి కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ అందించడం జరిగింది దివ్యాంగుల సహాయ ఉపకరణాలు కొరకు టీజీఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక అయిన బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామ దివ్యాంగుడు అయినటువంటి చిలకాల నరేష్ కి అందించుట జరిగింది కార్యక్రమములో డి వేణు గోపాల్ అదనపు జిల్లా కలెక్టరు జె ఎమ్ స్వర్ణలతా లేనినా జిల్లా సంక్షేమ అధికారిణి మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ పాల్గొన్నారు

# గ్రీవెన్స్‌లో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ చురుకుదనం



## వీడియో కాల్ ద్వారానే అధికారులకు తక్షణ ఆదేశాలు

**ఎల్కతుర్తి మే 11(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి--గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలు స్వీకరించి వారి సమస్యలను స్వయంగా విన్నారు. రెవెన్యూ, పెన్షన్, భూవివాదాలు, సంక్షేమ పథకాల అమలు, ధరణి సమస్యలు తదితర అంశాలపై ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను కలెక్టర్ సావధానంగా పరిశీలించారు. సమస్యల తీవ్రతను గుర్తించిన ఆమె సంబంధిత మండల తహసీల్దార్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాల్ ద్వారా నేరుగా మాట్లాడి వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజల వినతులకు ఆలస్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఆర్జీపై బాధ్యతాయుతంగా వ్యవహరించి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ఓర్పుతో విని వెంటనే అధికారులతో మాట్లాడడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం**



**ఇమధుకర్ మే 11, 2026 : మంచిర్యాల**

జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించబడిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ధాన్యము, గోనె సంచుల రవాణా గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆదేశానుసారం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిబంధనలను అనుసరించి కేటాయించబడిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను సెక్టార్ 1, 2, 3, 4 సంబంధించిన గుత్తేదారులు సమకూర్చాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీకి అనుగుణం మారాలి..

**•రంగారెడ్డి డివిజన్ పమీక్షా సమావేశంలో డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అదేశాలు**

టెక్నాలజీకి అనుగుణంగా అన్ని స్థాయి ఉద్యోగుల విధుల్లో మార్పులకు శ్రీకారం చుట్టాలని రంగారెడ్డి డివిజన్ పమీక్షా సమావేశంలో డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ పిలుపునిచ్చారు.

సోమవారం అబ్కారీ భవన్‌లో రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ సమీక్షా సమావేశం జరిగింది.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రెవెన్యూ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డిప్యూటి కమిషనర్లు, ఈఎస్‌లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక



నిర్ణయాలకు అనుగుణంగా రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్‌లోని శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మాల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ జిల్లాల్లో అవసరమైన మార్పులకు అందరు సిద్దం కావాలని డిప్యూటి కమిషనర్ పిలునిచ్చారు. ప్రధానంగా రెవెన్యూను పెంచడం, బాకాయిలను వసూలు చేయడం, టెక్నాలజీకి అనుగుణంగా పని చేయడం అందరం నేర్చుకోవాల్సిన అవసరముందన్నారు.

ఉద్యోగంలో డిపార్ట్‌మెంట్ ఇమేజ్‌ను పెంచడం, క్రమశిక్షణతో ఉండడం నేర్చుకోవాలని సూచించారు. గతంలో రంగారెడ్డి ఎక్సైజ్‌లో నాటుసారా తయారీ అమ్మకాలు ఉండేవి. కాని నేడు గంజాయి, డ్రగ్స్ కూడ లభ్యమవుతున్నాయని, వాటిని అరికట్ట దానికి ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ టీమ్‌లు బాగా పని చేయాలని, మంచి ఫలితాలను క్రైమ్‌లో తీసుక రావాలని సూచించారు. ఈ సమావేశంలో శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మాల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండ్‌లు కృష్ణ ప్రియ, ఉజ్వల రెడ్డి, ఫయాజోద్దీన్, నవీన్, విజయ భాస్కర్ గౌడ్‌లతోపాటు ఏఈఎస్‌లు, సీఐలు సమావేశంలో పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల (బాగ్దాయరా) గ్రామానికి చెందిన కొరిమిల్ల లక్ష్మి - నరసింహా రెడ్డి దంపతుల కుమారుడు ప్రదీప్ రెడ్డి - గౌతమి రెడ్డిల రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,గడ్డం నర్సింగ్ రావు,పసుపుల నర్సింగ్ రావు,బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి.సాదక్ ఖాన్,ఉపాధ్యక్షులు పొగాకు పరమేష్,నాయకులు కొలిచెలిమే ఐలయ్య,వినాయత్ ఖాన్,ఆముదాల శ్రీనివాస్,కవాటి వెంకటేష్,ఆముదాల సౌశీల్,కాంగ్రెస్ నాయకులు తిప్పరబోయిన మల్లేష్,నాయకులు గొట్టిముక్కల సురేందర్ రెడ్డి,గడ్డం రమేష్,బోదాస్ గండయ్య,ఆలకుంట్ల ఐలయ్య,నెమరగోముల వెంకటేష్,కొలిచెలిమే వెంకటేష్,నరేష్ నాయక్,సందీప్,ఆముదాల గణేష్,కొలిచెలిమే అనిల్,దేగల రాజు,చంద్రగౌని శ్రీధర్,బొమ్మలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,మే,12,2026

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు
## జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

**నెల్లూరు, మే 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పేద ప్రజలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటాచలం సీతారాం టోల్‌ప్లాజా వద్ద సివిల్ సప్లైస్ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా AP 39 T 3519 నంబరు గల లారీలో సుమారు 33 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ బియ్యం గుంటూరు జిల్లా నుంచి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న లారీతో పాటు పీడీఎస్ బియ్యాన్ని సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో భద్రపరిచి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



పీడీఎస్ సరుకుల అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో సి. లక్ష్మీనారాయణ రెడ్డి, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, నెల్లూరు, సైమన్ బాబు, సి ఎస్ టి టి వెంకటాచలం, వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, నెల్లూరు, సురేష్, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.

# ప్రజా పరిష్కార వేదిక లో అర్జీలు స్వీకరణ.

**నెల్లూరు, మే 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, పలువురు జిల్లాస్థాయి అధికారులు

# కలెక్టర్ ని కలిసిన కిరణ్ కుమార్

**నెల్లూరు, మే 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సోమవారంజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా నియమితులైన కిరణ్ కుమార్



# పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వం..

- ఇరవైళ్ళ అనంతరం ఓకే వేదికపై కలసిన గురువులు పూర్వ విద్యార్థులు.
- మధుర జ్ఞాపకాలును పంచుకొన్న పూర్వ విద్యార్థులు.
- పూర్వ విద్యార్థులు గురువులకు ఘన సన్మానం..

**కుందుర్పి మే,11, జనసముద్రం న్యూస్ :.**

మండలంలోని, బెస్తరపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ క్రమంలోనే 2005 ,06 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక ఆనాటి గురువులను రప్పించి ఘనంగా ఆదివారం సన్మానించారు. తొలత ఆనాటి గురువులకు పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. 20 ఏళ్ల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు అపూర్వ కలయికతో మధుర జ్ఞాపకాలను పంచుకొని వారి ఆనందానికి అవధులు లేకుండా గడిపారు. పూర్వ విద్యార్థులు అలనాటి గురువులు వారి జ్ఞాపకాలను స్మరించుకొని ఆనందం సంతోషాలతో పొంగిపోయారు. గత ఇరవై ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఆనాటి గురువులు ఒకే వేదిక పైన తలచుకోవడం చాలా గొప్పగా ఉందన్నారు .అలనాడు పాఠశాలో విద్యార్థులు చేసిన చిలిపి చేష్టలనులను నెమరి వేసుకున్నారు. తమ గురువులను



ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యలో విద్య కుసుమాలు ఎదిగి నేడు ఎంతో మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. అలనాటి గురువులకు పూర్వ విద్యార్థి గురువులు పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులతో పాటు అలనాటి గురువులు కలిసి రుచికరమైన తిపి వంటకాలు భోజనాన్ని అరిగించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, చాంద్ బాషా ,ఉపాధ్యాయుడు, ఆర్,సుబ్బరామప్ప, వెంకటేశులు ,రాఘవేంద్ర బాబు, రవికుమార్ ,మాధవి, భాస్కర్, ప్రియాంక, పవన్, నగేష్, శృతి ,కావేల్లమ్మ, మంజునాథ, రాము ,నగేష్, నరేష్ , పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనంతో ఎంపీ వేమిరెడ్డి దంపతుల భేటీ



**నెల్లూరు, మే 11, జనసముద్రం, జిల్లా ప్రతినిధి**

నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

జిల్లాలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లు, జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి ఆనంతో సుదీర్ఘంగా చర్చించిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు.

మంత్రి ఆనం తనయ ఆనం లీలా కైవల్య రెడ్డితో ఆప్యాయంగా ముచ్చటించిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు.

# క్రీస్తు త్యాగం అజరామరం..!
## బాప్టిస్ట్ చర్చిలో జూలకంటి గౌతమ్ ప్రార్థనలు..!






**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 11**

విశ్వశాంతి కోసం ఏసు క్రీస్తు చేసిన త్యాగం అజరామరం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు గౌతమ్ జూలకంటి ఉద్ఘాటించారు. మండల పరిధిలోని కొత్తపల్లి ఎస్సీ కాలనీలోని బాప్టిస్ట్ చర్చి 45వ ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పొద్దుపోయే వరకు సాగిన వేడుకల్లో గౌతమ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా చర్చిన నందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం చర్చి సంఘస్తుల కోసం ఏర్పాటు చేసిన కూడికలో పాల్గొని, క్రీస్తు సందేశాన్ని అందించారు. ఈ ప్రార్థన కార్యక్రమాల్లో ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఢిల్లీలో సీఎం చంద్రబాబు కు ఘనస్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు, మే 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగాపలకరించి, కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సీఎం ఈ పర్యటనను చేపట్టారు. న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొననున్నారు. దేశ ఆర్థిక ప్రగతి, పారిశ్రామికాభివృద్ధిపై ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక దిగ్గజాలతో ఆయన చర్చలు



జరపనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదలపై పలువురు కేంద్ర మంత్రులతో సీఎం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి వెంట పలువురు ఎంపి లు , పార్టీ ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు.

# రెండేళ్లలో సోమశిల హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు అందించడమే లక్ష్యం :మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి

- పల్లవోలు గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- గత పదేళ్లలో మర్రిపాడు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు పది రూపాయలు కూడా హై లెవెల్ కెనాల్ కోసం ఖర్చు చేయలేదని మంత్రి ఆనం వ్యాఖ్య
హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు చివరి భూములకు నీరందిస్తాం : మంత్రి ఆనం

**నెల్లూరు, మే 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

మర్రిపాడు, మే 11 : సోమశిల హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేసి మర్రిపాడు మండలంలోని చివరి భూముల వరకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

సోమవారం ఉదయం మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయితీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హై లెవెల్ కెనాల్ రూపకల్పన తమ హయాంలోనే జరిగిందని, దానిని పూర్తి చేసేది కూడా తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

గత పదేళ్లలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం భూసేకరణ పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం



తీసుకురావడమే తమ సంకల్పమన్నారు.

పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం తనకు మహాభాగ్యమని మంత్రి పేర్కొన్నారు. ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఆలయానికి ప్రతి నెల రూ.10 వేల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయాల పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రస్తుతందేవాలయాలుభక్తులతోకళకళలాడుతున్నాయని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత



ప్రయాణం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

మర్రిపాడు మండలంలో ఇప్పటివరకు 144 కుటుంబాలకు రూ.1.30 కోట్లకు పైగా సహాయం అందించామని, ఈరోజు ముగ్గురు లబ్ధిదారులకు రూ.2.47 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు.

పల్లవోలు గ్రామ గిరిజన కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా అన్ని రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల ఆకాంక్షల మేరకు పాలన అందిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నెల్లూరు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం

- ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- మంత్రులకు ఆలయ మర్యాదలతో అపూర్వ స్వాగతం పలికిన వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు
- మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ లెక్కల వెంకట్ రెడ్డి, 11 మంది పాలకమండలి సభ్యులు

**నెల్లూరు, మే 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు రంగనాథ స్వామి దేవస్థానం అత్యంత పురాతనమైన,పవిత్రమైన ఆలయంఈ ఆలయ బాధ్యతలు చేపట్టిన చైర్మన్,సభ్యులు పదవిని బాధ్యతగా భావించాలి

పాలక మండలి సభ్యులు భక్తుల సేవే పరమావధిగా పనిచేయాలి

గత ప్రభుత్వంలో గాడి తప్పిన దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసి రాష్ట్రంలో తిరిగి ఆధ్యాత్మిక శోభ తీసుకు రావాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు

సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నాం

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 706 ఆలయాల జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణాలకు రూ.832 కోట్లకు పైగా మంజూరు చేసాం

రాష్ట్రవ్యాప్తంగా ధూప, దీప, నైవేద్య పథకం కింద 6,170 ఆలయాలకు సంవత్సరానికి రూ.74.04 కోట్లు ఖర్చు చేస్తున్నాం

శ్రీవాణి పథకం ద్వారా 5,000 భజన మందిరాల నిర్మాణానికి రూ.750 కోట్లు కేటాయించగా, ఇప్పటికే 679 భజన మందిరాలకు రూ.113.25 కోట్లు మంజూరు చేసాం

2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ, రూ.51.79 కోట్లతో 43 పనులు చేపడుతున్నాం

నెల్లూరు జిల్లాలో దీప, ధూప, నైవేద్యం డిడిఎన్ఎస్



పథకం కింద జిల్లాలో 484 దేవాలయాలకు ఒక్కో దేవాలయానికి రూ.10 వేల చొప్పున ప్రతి నెల చెల్లిస్తున్నాం

కామన్ గుడ్ ఫండ్ సి జి ఎఫ్ ద్వారా 2024 నుంచి జిల్లాలో 81 దేవాలయాల అభివృద్ధి పనులకు సుమారు రూ.141 కోట్ల అంచనాలతో మంజూరు చేసాం

శ్రీ వాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో 52 భజన మందిరాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయగా, ఇందుకు భారీ స్థాయిలో నిధులు కేటాయించాం

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో కామన్ గుడ్ ఫండ్ సిజిఎఫ్ కింద 5 దేవాలయాల అభివృద్ధికి రూ.24.12 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.16.70 కోట్లు, నవాబుపేట శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.5.50 కోట్లు కేటాయించాం

నెల్లూరు నగరంలోని 5 ఆలయాలకు ట్రస్ట్ బోర్డులు ఏర్పాటు చేసి పాలనను బలోపేతం చేసి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం

సిటీ లోని ఐదు ఆలయాల అభివృద్ధికి 25 కోట్లు కేటాయించిన మంత్రి ఆనంకు కృతజ్ఞతలు

గతప్రభుత్వం దేవాలయ వ్యవస్థను సర్వనాశనం చేసింది

దూప దీప నైవేద్యాలకు 10 వేలు ఆలయానికి కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబుది

గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము



ఉత్తర శ్రీరంగంగా విరాజిల్లుతున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థాన కీర్తిని మరింత ఇనుమడింపజేయడమే మా లక్ష్యం.

పదవిని బాధ్యతగా భావించి సభ్యులు పనిచేస్తారని భావిస్తున్నా.

భగవంతుడి సేవలో తరించి ఆలయ ప్రతిష్టను మరింత పెంచుతారని ఆకాంక్షిస్తున్నా.

సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచిస్తున్నా.

భక్తుల ఆకలి తీర్చేందుకు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం పక్కాగా నిర్వహిస్తాం.

భక్తుల సౌకర్యార్థం ఒక శాశ్వత అన్నదాన భవనాన్ని నిర్మించబోతున్నాం.

కళ్యాణ మండపానికి వచ్చే వారి కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

ఆలయ వైభవానికి ప్రతీకగా నిలిచే పడమర రాజగోపురాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా పునఃనిర్మిస్తాం.

అద్భుతమైన అద్దాల మండపాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి భక్తులకు అందుబాటులోకి తెస్తాం.

భక్తుల రద్దీకి తగ్గట్టుగా మహాప్రాకారం మరియు వాహనాల పార్కింగ్ కోసం వాహనశాల నిర్మిస్తాం.


భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే పెన్నా ఘాట్‌ను ఆధునీకరించి సుందరీకరిస్తాం

ఈ అభివృద్ధి పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసే బాధ్యతను ధర్మకర్తల మండలికి అప్పగించాం. అందరి సహకారంతో ఈ దేవస్థానాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బండారు శ్రావణి,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్..!

**నెల్లూరు, మే 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి**



వింజమూరు క్యాంపు కార్యాలయంలో 69 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలో 859 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 15 లక్షల రూపాయల అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నరూ కూటమి పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి – సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీసారు.



# నేడు ఒంటిమిట్ట సంజీవరాయ స్వామి ఆలయంలో హనుమ జయంతి వేడుకలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే11:**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో హనుమజ్జయంతివేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ సంజీవరాయస్వామివారి మూలవర్లకు, శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవర్లకు విశేష అభిషేకం నిర్వహిస్తారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ కోరింది.

# మాచర్ల పట్టణ సిఐ గా మహమ్మద్ నజీర్ బేగ్ బాధ్యతలు స్వీకరణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 11**

మాచర్ల పట్టణ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నజీర్ బేగ్ నీ కార్యాలయ పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో శాంతి భద్రతలు అమలు విషయంలో రాజీ ఉండదని , అక్రమ కార్యకలాపాలు , జూదం, బెట్టింగ్, మద్యం అక్రమ రవాణా వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అసాంఘిక కార్యక్రమాలు ఏవైనా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించి , నేరాలను అరికట్టడంలో భాగస్వాములు అవ్వాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రజలు ఎవరైనా ఎప్పుడైనా పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చు అని తెలిపారు.




మాచర్ల పట్టణ సిఐ నజీర్ బేగ్

# ఆంజనేయస్వామి కాలువరేవును సొంత నిధులుతో శుభ్రం చేయించిన కాపుల బుజ్జి



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మే:11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కెనాల్ రోడ్డు లోఉన్న ఆంజనేయస్వామి గుడివద్ద ఉన్న కాలువ రేవులో కొంతకాలంగా చెత్త చెదరాలుతో,నిండుకుని ఉభా పేరుకుపోయి రేవులోకి దిగడానికి లేకుండా పోయేంది.ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న నాధుడు లేడు. దీనితో గ్రామస్తులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ వాసి అయిన ఆకుల వెంకట నారాయణ మూర్తి(కాపుల బుజ్జి) తన సొంత నిధులుతో జేసీబీల సహాయంతో దగ్గర ఉండి రేవు మొత్తం శుభ్రం చేయించారు.

ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, భక్తులు బుజ్జికి ధన్యవాదాలు తెలియజేసారు.

ఇటువంటి ఆదర్శాలు కలిగిన వ్యక్తులు ఉండడం గ్రామ అభివృద్ధికి ఎంతో శ్రేయస్కరం అని గ్రామ యువత కొనియాడారు..

# టెన్త్ టాపర్ కు నగదు బహుమతులు

**జనసముద్రం న్యూస్ , మే.11.**
**గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.**

మండలంలోని కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 టెన్త్ పబ్లిక్ పరీక్షలలో ప్రధమ స్థానం సాధించిన పల్లెం హాసిని -543 మార్కులకు, దుగ్గిరాల వెంకట రత్న ప్రసాదు వారి తల్లిదండ్రులైన దుగ్గిరాల బాలకోటేశ్వరరావు, వెంకట రత్న మాణిక్యాంబ జ్ఞాపకారం


రూ.10వేలు నగదు బహుమతిని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ చేతులమీదుగా సోమవారం అందజేశారు. అలాగే ఆ పాఠశాలలో ద్వీతీయ స్థానం సాధించిన కె.భాను మణిశంకర్ - 540 నకు ఎంపీడీవో ఇమ్రాన్



రూ.5వేలు పాఠశాల ప్రధానఉపాధ్యాయులు శ్రీమతి ఎన్ రజని కుమారి చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమమునకు గ్రామ పెద్దలు కె.రాజేంద్రప్రసాద్, టి కుటుంబరావు, మనోహార్ మరియు పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో కిటకిటలాడిన భక్తులు.





**జనసముద్రం న్యూస్ ,మే.11 గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. .**

మండుటెండలో సైతం మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు

దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చినభక్తులకుభారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# ఆ రహదారిలో ఆదమరిచి ప్రయాణిస్తే అంతే.

**-ప్రమాదం జరిగితే కాని పట్టించుకోరా.!.?**
**-ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు.**
**-ఈ మలుపు గోయ్యలు ప్రమాదానికి పిలుపులు.**
**-పలు ఏళ్ళు గడిచిన ఈ గొయ్యాలకు మర్మత్తులకు మోక్షం లేదా.?.**
**-తీవ్రెక్కట్లలో డ్రైవర్లు, ద్విచక్ర వాహన దారులు, ప్రజలు.**
**-ప్రమాదం జరగకమునుపే పట్టించు కోవాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి.**



**కుందుర్పి మే, 11,జనసముద్రం న్యూస్;**

మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక శ్రీ లక్ష్మి జనార్ధన బెంగళూరు బేకరీ దుకాణం కలదు. ఈ క్రమంలోనే బేకరీ ప్రక్కనే రెండు పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. తద్వారా ఆ రహదారిలో వాహన యజమానులు, లారీ , బస్సులు ద్విచక్ర వాహనదారులు, బాటసారులు అనునిత్యం వివిధ పనుల నిమిత్తం సంచరిస్తుంటారు. ఆ రహదారి లో ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణాలు గాలిలో కలిసి పోయేలా హరీ కావాల్సింది అంతే. అనేక ఏళ్లగా ఈ బేకరీ వద్ద మలుపులు కలదు. ఈ మలుపు రోడ్డు ప్రారంభంలోనే మోకాలి లోతు నిడువుగల పెద్ద పెద్ద రెండు గుంతలు పడిన విషయం పాఠకులకు తెలిసిందే. కానీ ఈ ప్రమాదంగా మారిన గోతులు పూడ్చివేసేలా మరమ్మతులు చేయాల్సిన అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ ఏవ్వరు పట్టించుకోవడంలో ఉదాసీనంగా వ్యవహరించడం తగదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఈ రహదారి అసలే ఇరుకు రోడ్డు దృష్ట్యా ప్రయాణికులు వాహనదారులు సంచరించా లంటే డ్రైవర్లకు వాహన దారులకు ఇబ్బందులు పడుతున్నారని, వీరు ప్రాణాలను అరిచేతులతో పెట్టుకుని ఇక్కడ గత్యంతరం లేకనే ప్రయాణం ముందుకు కొనసాగిస్తున్నామని అంటున్నారు. అధికారులు ఇక్కడ పెను ప్రమాదం జరిగితే గాని పట్టించుకోని దుస్థితి నెలకొందని ఆ గ్రామస్తులు విలేకరులతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు అధికారులు ఆఘబేగాల మీద స్పందించడం జరుగుతుంది. ఈ మలుపు వద్ద అనేకసార్లు ప్రమాదాలు చోటు చేసుకోవడం తృటిలోని తప్పినాయి. ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా పొంచి ఉంది దీన్ని అధికారులు గుర్తించాలి.

డ్రైవర్లు రహదారి పైన సంచరించాలంటే ఈ గోతిలో చక్రాలు దిగుబడి ముందుక వాహనం కదలగా తలలు పట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదకరంగా నెలకొని ఉన్న మలుపు పిలుపులు ఇస్తున్న ఇకనైనా పట్టించుకోరా ఆని గ్రామస్తులు సూటిగా అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రత్యేక సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్థానిక బేకరీ మలుపు వద్ద నెలకొన్న రెండు పెద్ద పెద్ద గోతులకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ గ్రామస్తులు కోరారు. అధికారులు వెంటనే స్పందించి తీరుతారా లేదా చూసి చూడినట్టు వ్యవహరించడం చేస్తారా వేచి చూడాలి మరి. ఈ ఘటన పైన మండల అభివృద్ధి అధికారి, ఈ, శంకర్ను మనం సీనియర్ జర్నలిస్టు,బోయ, కోదండ రాములు వివరణ కోరగా రేపు మాకు రెండు రోజులు సెలవు కానందున సోమవారం గోతులు మరమ్మతులు చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఆయన తెలిపారు.

# టిడిపి నాయకులపై దాడులు చేస్తే సహించే ప్రసక్తే లేదు

**- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు .**
**-దాడులు చేయడం వైకాపా పిరికి బంధ చర్య - చమర్తి జగన్ మోహన్ రాజు .**
**-గాయపడ్డ టీడీపీ కార్యకర్తలను పరామర్శించిన- చమర్తి జగన్ మోహన్ రాజు**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 11:**

ఒకపక్క కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని యువత సంక్షేమం కోసం అనేక పెట్టుబడులు తెచ్చి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంటే/వైకాపా పార్టీ మాత్రం యువతను దాడుల వైపు ప్రోత్సహిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.

సోమవారం కడప రిమ్స్ నందు పర్యటిస్తూ ఇటీవల వైకాపా యువత దాడిలో గాయపడిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను చమర్తి జగన్ మోహన్ రాజు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ చింత చచ్చినా పులుపు చావలేదని, ప్రజలు చీకొట్టిన వైకాపా పార్టీకి బుద్ధి రాలేదని,ప్రభుత్వాలు మారిన ఆ లక్షణాలు ఇంకా పోలేదని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలానికి చెందిన సాలాబాదు గ్రామం నందు దేవాలయానికి చెందిన భూమిలో పశు పశువులకు సంబంధించి గోశాల షెడ్డు భూమిని వైకాపా నాయకులు ఆక్రమణకు గురి చేస్తుంటే గ్రామస్తులు అడ్డుకోవడంతోదాడులకుతెగబడ్డారనితెలియజేశారు.

అదేవిధంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైకాపా నాయకులకు తీవ్రంగా హెచ్చరించారు.గ్రామాల్లో ఇబ్బందికర వాతావరణం సృష్టిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, భూములను కాపాడుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు,మామిళ్ళ శ్రీహరి, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కరిబసవేశ్వర

**- భక్తులు నన్ను ఎక్కడ కొలిస్తే అక్కడే తక్షణమే నాగసర్పంలో ప్రత్యక్షమవుతా.**
**- దుష్టశక్తులను పటాపంచలు చేసే నాగప్పజ్జ**
**- స్వామివారికి ఉదయం 6, గంటల నుంచి 9 గంటల వరకు అభిషేకం.**
**- భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.**





**కుందుర్పి మే, 11,జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పిలో అజ్జయ్య స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తాదులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజారి తిప్పేస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి భక్తాదులు రకరకాల పూలమాలతో పుష్పాలంకరణ సుందరంగా అలంకరించారు. తొలత స్వామివారికి తీపి వంటలు, ఐదు రకాల పండ్లు, పాలు, పెరుగు,నెయ్యి తో అభిషేకం చేపట్టారు. స్వామివారికి కుంకుమార్చన, నవగ్ర పూజ, పుష్ప పూజ, పాదపూజ, మంత్రోచ్చారణ జరిపించారు. భక్తాదులు భక్తి గీతాలతో భజనలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి స్వామివారి అనుగ్రహం పొందారు.

తిప్పేస్వామి ఒంటిలో నాగప్ప స్వామి ప్రవేశించి భక్తాదులు కోరికలను తెలుసుకుని దుష్టశక్తులనుండి ఏ ఆటంకం కలగకుండా భక్తాదులుకు విముక్తి కలిగించి భక్తాదులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని స్వామివారు దీవించారు.

భక్తాదులుకు సంతాన భాగ్యం లేనివారికి, సంతానం కల్పించమని స్వామివారిని కోరారు. మరియు మా కుటుంబ సభ్యులు అష్ట ఐశ్వర్యాలతో, మా ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని పంట ధాన్యం, ధన ధాన్యం, విద్య బుద్ధి కల్పించమని స్వామివారిని కోరారు. తద్వారా భక్తులకు, తీపి వంటలు, తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి తిప్పే స్వామి, జి, ఆనంద్ కుమార్, నిజవళ్ళి దుర్గేష్, నిజవళ్ళి అజయ్, భక్తాదులు పాల్గొన్నారు.

# పేకాట శుభ్రంపై వన్ టౌన్ సీఐ మెరుపు దాడి.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.11.**

గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలూరు రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర రెస్ట్ హోంలో తేదీ 11-05-2026 న పేకాట ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , ఎస్సై పి. కుమార్ రాజా తమ సిబ్బంది సహాయంతో సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.

దాడి సందర్భంగా జూదం ఆడుతున్న 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.7,310/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనపరచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన్నారు.



ఈ సందర్భంగా సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# అపరిచిత వ్యక్తుల తో అప్రమత్తంగా ఉండండి: ఎస్సై శోభ

**లక్కీరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్ మే 11.**

లక్కిడి పల్లె పోలీస్ స్టేషన్లో ఎస్సై శోభ మీడియాతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరికీ, తెలియజేశారు ముఖ్యంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, హోటల్ యజమానులు, లాడ్జ్ యజమానులు, నివాస గృహాల యజమానులు, వ్యాపార సంస్థల యజమానులు, ఇటుక బట్టీల యజమానులు, గోదాముల యజమానులు, మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులను పనిలో ఉంచుకున్న వారందరికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా, మన లక్కీరెడ్డిపల్లి మండలం నందు వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది కార్మికులు వచ్చి భవన నిర్మాణ పనులు, హోటళ్లలో సేవలు, ఇటుక బట్టీలలో పనులు, డ్రైవర్లుగా, గృహ సేవకులుగా, వాచ్‌మెన్లుగా, పరిశ్రమలలో మరియు ఇతర వృత్తులలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.



అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల పూర్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ వద్ద నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ మరియు బాధ్యులైన వ్యక్తుల చట్టబద్ధమైన బాధ్యతగా భావించవలెను. ఈ క్రమంలో ఎవరి వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో, వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు లేదా మూడు రోజులలోగా లక్కీరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచవలెను అని తెలియజేశారు అదేవిధంగా, ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం, యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు మరియు ఇతర అవసరమైన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించవలెను.

ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి

అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడిన సందర్భాలు గమనించబడినందున, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియ తప్పనిసరి చేయబడినది.

పోలీసు శాఖ తరచూ నిర్వహించే తనిఖీలలో భాగంగాఇతరరాష్ట్రాల కార్మికులను ప్రశ్నించినప్పుడు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎవరి వద్ద నివసిస్తున్నారు, ఎవరి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అనే వివరాలు వెల్లడించిన సందర్భంలో, ఆ కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో లేనట్లయితే సంబంధిత యజమాని, కాంట్రాక్టర్ లేదా బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోబడును. అని హెచ్చరించారు

కావున లక్కీరెడ్డిపల్లి మండల ప్రజలందరూ, ముఖ్యంగా యజమానులు మరియు కాంట్రాక్టర్లు, ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని వెంటనే పోలీసు శాఖకు సహకరించి, అవసరమైన వివరాలు సమర్పించి, లక్కీరెడ్డిపల్లి మండల శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావలసిందిగా మనవి. అని ప్రజల ఉద్దేశించి ఆమె తెలియజేశారు

# రోడ్ల విస్తరణను పెంచండి... ప్రమాదాలను నివారించండి :

## పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు

**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, మే 11:**

పల్నాడు జిల్లాలోని రోడ్లు అస్తవ్యస్తంగా రహదారులు ఉన్నాయి. వీటిని సత్వరమే నాలుగు లైన్ల రోడ్లుగా చేపట్టవలసినదిగా సి.పి.ఐ. పార్టీ తరపు నుంచి జిల్లా డీఆర్వో నారదమునికి ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం వినతి పత్రం అందజేశారు .(1)వినుకొండ నుండి గుంటూరు వరకు ఉన్న రోడ్డును 4 లైన్లు రోడ్డుగా విస్తరింప చేయాలి.

(2) మాచర్ల నుండి గురజాల వయా దాచేపల్లి వరకు 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి.(3) నరసరావుపేట నుండి అమరావతి వరకు వయా సత్తెనపల్లి 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి.(4) పేరేచర్ల నుండి కొండమోడు వరకు వయా సత్తెనపల్లి 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి

(5) వినుకొండ నుండి మాచర్ల వరకు వయా కారంపూడి 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి. (6) నరసరావుపేట నుండి మాచర్ల వరకు వయా కారంపూడి 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి (7) చీరాల నుండి పిడుగురాళ్ళ వరకు వయా చిలకలూరిపేట, నరసరావుపేట

( వియన్పిరోడ్ ) రోడ్డును 4 లైన్లుగా రోడ్డును విస్తరింప చేయాలి.

8) జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ప్రవేశించే గుంటూరు రోడ్డు, చిలకలూరిపేట రోడ్డు, రావిపాడు రోడ్డు, వినుకొండ రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు ఆక్రమణలను తొలగించి రోడ్లను వెడల్పుల చేయవలెనని కోరారు. పల్నాడు జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే మెరుగైన





రోడ్ల వసతి కల్పించాలని, ప్రజలను రోడ్డు ప్రమాదాల నుండి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉందని, నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు ఏమాత్రం మెరుగైన రోడ్ల వసతి లేనందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని సత్వరమే రోడ్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా మాచర్ల నుండి నరసరావుపేట కు ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులను నడపాలన్నారు.

**గిరిజన తండాలో నీటి కష్టాలపై వినతి**

పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాల్లో తాగునీటి కష్టాలు ఎక్కువగా ఉన్నాయని, బొల్లాపల్లి, వెల్దుర్తి, దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల మండలాల్లోని తండాలు, పలు గ్రామాల్లో బోర్లు ఎండిపోయి, భూగర్భజలాలు అడుగంటుతున్నాయని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ డిఆర్ఓ నారదమునికి తెలిపారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో చిన్న చిన్న ట్యాంకులుంటే వీటికి సంబంధించిన బోర్లు ఎండిపోయాయి. బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు లో వ్యవసాయ బోరు నుంచి ట్యాంకర్ల ద్వారా అధికారులు నీరు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు నెల రోజుల క్రితం సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాం. ఎటువంటి నీటి కష్టాలు రావని చెప్పిన అధికారులు గిరిజన తండాల్లో నీటి కష్టాలపై అధికారులు మాట్లాడకపోవడం చాలా దారుణం అన్నారు.

దింతో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు,

ఎఐటియుసి జిల్లా నాయకులు ఉప్పాలపాడు రంగయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపోతు నాగేశ్వరరావు తోపాటు రైతులు,గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి


## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్


**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, మే 11 :**

మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,సర్వే శాఖ ఏడి భరత్ కుమార్ లు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలనువేగవంతంగా,నాణ్యతగాపరిష్కరించాలన్నారు.ఎలాంటి పెండింగ్‌లేకుండాఅర్జీలనుపరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం






వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

నిమ్మనపల్లి మండలం, నిమ్మనపల్లి గ్రామపంచాయతీకి చెందిన కోళ్ల వెంకటరమణ తనకు రెండు కాళ్లు పూర్తిగా పనిచేయకుండా పోవడంతో నడవలేని స్థితిలో ఉన్నానని, ప్రభుత్వం నుండి మూడు చక్రాల వాహనాన్ని మంజూరు చేయాల్సిందిగా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

కె.వి పల్లి మండలం ఎగువరాజుపల్లికి చెందిన సి. పార్వతికి వేలిముద్రలు, కంటి గుర్తింపు నమోదు కాకపోవడంతో ఈ-కేవైసీ పూర్తి కాక మే నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ విధానంలో ఈ-కేవైసీ పూర్తి చేసి పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.

పుంగనూరు మండలం అక్కిం వారి పల్లి పంచాయతీ లోని గోడ వారి ఎం. శ్రీనివాసులు తనకు సర్వే నెంబరు 298 లో 50 సెంట్లు విస్తీర్ణం కలదని మా భూమి ఫ్రీ హోల్డ్ లో పడిందని ఫ్రీ హోల్డ్ నుంచి తొలగించాలని కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 383 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమిల్లి సత్యనారాయణ పార్థివదేహానికి నివాళులు అర్పించిన రామరాజు, షరీఫ్

**నరసాపురం మే 11 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణం 19వ వార్డుకు చెందిన జనసేన సీనియర్ నాయకులు డా. చినిమిల్లి సత్యనారాయణ కాలం చేసిన విషయం తెలుసుకున్న, మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు, పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ. షరీఫ్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు సత్యనారాయణ నివాసానికి చేరుకుని, వారి పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు.





ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ లే-అవుట్ల పై ఉక్కుపాదం మోపాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహా




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 11;**

పల్నాడు జిల్లాలో అనుమతులు లేని అక్రమ లే-అవుట్లు, అనధికార భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ.. ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం-2016 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సీలింగ్, కూల్చివేత ఉత్తర్వులు జారీ చేయడంలో వెనకాడకూడదని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ప్రజలు కూడా స్థలాలు కొనేముందు అనుమతులను సరిచూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఆర్డీవోలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పైన పార్టీ నాయకులతో సమావేశమైన యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 11**

లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలు మరియు గ్రామాల్లో ఉండే త్రాగునీటి సమస్యల గురించి ఆరా తీస్తూ..నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గంపాల రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన యనమల మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 11**

లక్కిరెడ్డిపల్లి టౌన్ టీచర్ కాలనీకి చెందిన గంపాల వెంకటకృష్ణ తండ్రి గంపాల రామయ్య (75) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ నివాళులు అర్పించిన వారిలో దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, టీచర్ వీరాంజనేయులు నాయుడు,నాగ శేషు,సహదేవ, పీరయ్య,లక్కిరెడ్డిపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు,



తదితరులు ఉన్నారు

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.11.**

మండలంలోని విన్నకోట మరియు కూరాడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ సోమవారం పరిశీలించారు.

ఈ పనులను నిబద్ధతగా నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. తదనంతరం మంచినీటి ట్యాంకుల నీటిలో కలిపే క్లోరినేషన్ విధానాలను గమనించి మంచినీరు అందజేసే విధానాలలో మార్పులు రాకూడదని



తెలియజేసారు. చెత్త సంపద కేంద్రాలను గమనించి ఇంకా అభివృద్ధి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

# కనులపండువగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.11.**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ కనులపండువగా ఊంజల సేవను చేపట్టారు.

అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించి స్వామివారికి పల్లకీ సేవను చేపట్టారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# కొటికే సభాపతి నాయుడు ని పరామర్శించిన యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 11**

లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి గ్రామం బురుజుపల్లికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కోటికే సభాపతి నాయుడు గత నాలుగు రోజులు క్రితం అదుపుతప్పి కాలు విరగడంతో కట్టు కట్టించుకుని డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్న సభాపతి నాయుడు ని పరామర్శించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో మదన్మోహన్ వెంట పాలెం గొల్లపల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 22`A భూ సమస్యల పరిష్కారం! రైతులకు, ప్రజలకు ఊరట!

- ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం పత్రాల పంపిణీ
- రైతులకు, ప్రజలకు పారదర్శక సేవలే లక్ష్యం
- జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 11:**
అన్నమయ్య జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 22`A భూ సమస్యలకు జిల్లా యంత్రాంగం వేగంగా పరిష్కారం చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా జిల్లాలో భూ సమస్యలను వేగంగా పరిష్కరించడం జరుగుతుంది. ఈ మేరకు ఏళ్లుగా పరిష్కారం కాని మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో -3, పీలేరు సబ్ డివిజన్ పరిధిలో -01సమస్యలను పరిష్కరించి, సంబంధిత రైతులకు, ప్రజలకు 22`A భూ సమస్య పరిష్కరించిన ప్రొసీడింగ్లను మంజూరు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు.
సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో 22`A భూ సమస్యలు పరిష్కరించి నలుగురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా అందజేశారు. గత అనేక సంవత్సరాలుగా 22- A, సర్వే నంబర్ సవరణలు, కొత్త సర్వే నంబర్ల చేర్పులు, అడంగల్ వివరాల సరిదిద్దడం వంటి సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఈ చర్యల ద్వారా ఊరట లభించింది.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత పాత రికార్డులు, దస్త్రాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.
భూమి రికార్డులు సరిగ్గా ఉండటం రైతులకు అత్యంత కీలకమని, పంట రుణాలు, భూమి లావాదేవీలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో వెబ్‌ల్యాండ్ రికార్డులు ముఖ్య పాత్ర పోషిస్తాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే జిల్లా పరిపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు.
మిగిలిన దరఖాస్తులను కూడా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, రెవెన్యూ శాఖ అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అన్నమయ్య ఖ్యాతిని చాటిన చిన్నారి!..

## నేషనల్ స్పెల్ బీ విజేత శైలేష్ గౌడ్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 11:**
గ్రామీణ ప్రభుత్వ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగి అన్నమయ్య జిల్లా ప్రతిష్టను దేశవ్యాప్తంగా చాటిన చిన్నారి విద్యార్థి బి. శైలేష్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్‌నిశాంత్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.
ముంబైలో ఏప్రిల్ 22న నిర్వహించిన నేషనల్ లెవల్ స్పెల్లింగ్ బీ పోటీలలో దేశవ్యాప్తంగా ప్రతిభావంతుల మధ్య పోటీపడి.. జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన శైలేష్ గౌడ్ (2వ తరగతి విద్యార్థి)ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు.
ఈ సందర్భంగా విద్యార్థి శైలేష్ గౌడ్ నైపుణ్యాన్ని కలెక్టర్ కొద్దిసేపు పరీక్షించి.. విద్యార్థి ప్రతిభకు ముగ్ధులయ్యారు. విద్యార్థికి మనస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పెద్దమండ్యం మండలం వెలిగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న శైలేష్ గౌడ్, తన చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమన్నారు. ఉపాధ్యాయుడు బి. మధుకర్ రెడ్డి సమర్థమైన మార్గదర్శకత్వంలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలలో వరుసగా ప్రథమ స్థానాలు సాధించి, అనంతరం జాతీయ స్థాయిలో దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులతో పోటీపడి సెకండ్ ర్యాంక్ సాధించడం అన్నమయ్య జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతంలోని సాధారణ తరగతి గది నుంచి దేశ స్థాయి వేదికపై నిలవడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమనికలెక్టర్ తెలిపారు. "
ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడి సాధించాలనే తపన, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని శైలేష్ విజయం మరోసారి నిరూపించిందని" అన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన దిశలో తీర్చిదిద్దితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని పేర్కొన్నారు. శైలేష్ సాధించిన విజయం జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.
ఈ సందర్భంగా విద్యార్థి శైలేష్ గౌడ్‌ను, ఆయన తండ్రి కిషోర్, అలాగే విద్యార్థిని నిరంతరం ప్రోత్సహించి విజయపథంలో నడిపించిన ఎస్‌జీటీ ఉపాధ్యాయుడుబి.మధుకర్‌రెడ్డిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.
జిల్లా విద్యాశాఖ పనితీరును మరింత మెరుగుపరచుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులను జాతీయ స్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలల నుంచి మరెందరో విద్యార్థులు దేశ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.
జిల్లా కలెక్టర్ అభినందనలు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయుడు మధుకర్ రెడ్డి, విద్యార్థి శైలేష్, విద్యార్థి తండ్రి కిషోర్ తెలిపారు. ఈ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన విద్యాశాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. కె. సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన్నుతిన్న కృష్ణమ్మ!



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 11**
210 టీఎంసీల మేర పూడిక తో నిండిన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు, ఇంజనీరింగ్ నిపుణుల సర్వేలో విస్తుపోయే నిజాలు.. మరో 30 సంవత్సరాలలో మిగిలేది మన్నే.
శ్రీశైలం జలాశయం యొక్క పూర్తి సామర్థ్యం 308 టీఎంసీలు కాగా పూడికతో 122 టీఎంసీలు తగ్గిపోయి ప్రస్తుతం నిల్వ సామర్థ్యం 186 టీఎంసీలకు చేరింది.
శ్రీశైలం జలాశయాన్ని 1960లో ప్రారంభించి 1981లో 308 టీఎంసీల సామర్థ్యంతో పూర్తి చేశారు.
రిజర్వాయర్ పూడికపై మొదట 1997లో సర్వే నిర్వహించినప్పుడు, 44.5 టీఎంసీల పూడిక ఏర్పడి నిల్వ సామర్థ్యం 263 టీఎంసీలకు తగ్గింది.
తర్వాత రెండోసారి 2006లో చేసిన సర్వే ప్రకారం 73.81 టీఎంసీల పూడికతో ప్రాజెక్టు సామర్థ్యం 234 టీఎంసీలకు చేరింది .
2009 వరదల తర్వాత 2011 సంవత్సరంలో నిర్వహించిన సర్వే ప్రకారం 92.25 టీఎంసీల పూడికతో రిజర్వాయర్ సామర్థ్యం 215 టీఎంసీలకు పడిపోయింది.
తాజాగా శ్రీశైలం జలాశయం సామర్థ్యం దిగజారి 186 టీఎంసీలకు చేరినట్లు అధ్యయనాలు తెలుపుతున్నాయి.
ఇకపోతే నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 408 టీఎంసీలు కాగా 96 టీఎంసీల పూడికతోప్రస్తుతం 312 టీఎంసీలకు పడిపోయింది.
శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో కలిపి 210 టీఎంసీల పూడిక ఏర్పడిందిడ
ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రెండు తెలుగు రాష్ట్రాలు పూడికను తొలగించే ఏర్పాటు చేయకపోతే నిల్వ సామర్థ్యం మరింతగా దిగజారి ఇరు ప్రాంతాల ఆయకట్టుదెబ్బతినే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుంది. పూడిక తీయడానికి చాలా సాంకేతిక సమస్యలు ఉన్నా పూడిక తీయడం తప్పనిసరి అని ప్రభుత్వాలు గుర్తించాలి.
ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిపైన దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై గోపాలకృష్ణ

**జనసముద్రం న్యూస్ 11/05/2026**
అమడగూరు మండలంలో కర్ణాటక బార్డర్ మెయిన్ రోడ్ లో వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు డ్రైవర్లకు మరియు రైతులకు ఎస్సై గోపాలకృష్ణ ప్రజలకు వివరిస్తూ మనం బయటకు వెళ్లేటప్పుడు మన పైన ఆధారపడిన మనల్ని నమ్ముకున్న మన ఫ్యామిలీ మన కుటుంబం పిల్లలు దృష్టిలో పెట్టుకొని వాహనం తోలేటప్పుడు తెలివిగా మెయిన్ రోడ్ లో అటు ఇటు చూస్తూ నడుపుకోకుండా రోడ్డుకు ఎదురుగా వెనకాల ఏమి వస్తున్నాయో చూస్తూ వాహనం నడపాలి లేనిచో ప్రమాదవశాత్తు ఏదైనా మనకు ప్రమాదం జరిగితే మనమే కాకుండా మనతో ఉన్న కుటుంబ సభ్యులకు కూడా అనాథలు అవుతారని వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి పిల్లల చదువులను దృష్టిలో పెట్టుకొని వాహనదారులు వాహనాలను నడపాలి అదేవిధంగా ఫోర్ వీలర్ సిక్స్ వీలర్ లారీలు బులోరా లాంటి వాహనాలు నడిపే డ్రైవర్లు కచ్చితంగా లైసెన్స్ మరియు వాహనానికి ఇన్సూరెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్ రోడ్డు పర్మిట్ కచ్చితంగా ఉండాలి లేనిచో వాహనాన్ని సీజ్ చేసి కఠినమైన శిక్షలు పోలీసు వారు శిక్షిస్తారని తెలియజేశారు అదేవిధంగా టు వీలర్ నడిపే ప్రతి పౌరుడు హెల్మెట్ కంపల్సరిగా పెట్టుకోవాలి . నేనుచో ఫైన్ వేయడమే కాకుండా వాహనాన్ని కూడాసీజ్ చేస్తామనిఎస్సైగోపాలకృష్ణ తెలియజేశారు



ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహా

## అర్ధరాత్రి 2 గం.లకు అందిన సమాచారంపై స్పందన



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 11**
వెల్దుర్తి మండల పరిధిలోని రామచంద్రాపురం తండాలో ఒక బాల్య వివాహాన్ని ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహా గారు సకాలంలో స్పందించి, అధికారులను అప్రమత్తం చేయడం ద్వారా విజయవంతంగా అడ్డుకున్నారు.
రామచంద్రాపురం తండాలో ఒక మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు అర్ధరాతి 2 గంటలకు సమాచారం అందుకున్న ఇంచార్జ్ కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులను క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఎస్.ఐ, ఐ.సి.డి.ఎస్ మరియు చైల్డ్‌లైన్ ప్రతినిధులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.
అధికారులు బాలిక వయస్సు ధృవీకరణ పత్రాలను పరిశీలించగా, వివాహానికి చట్టబద్ధమైన వయస్సు నిండలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో అధికారులు వెంటనే వివాహాన్ని నిలిపివేసి, బాలికను సంరక్షణలోకి తీసుకున్నారు.
పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే బాల్య వివాహాలను జరపవద్దని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం వివాహానికి బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండడం తప్పనిసరి అన్నారు. నిబంధనలు అతిక్రమించి బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులు, ఇందుకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


# వేసవి శిబిరంతో విద్యార్థుల్లో నైపుణ్యాల మెరుగు: గ్రంథాలయ అధికారి రామకృష్ణ.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 11**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
విద్యార్థులు సెలవుల్లో కేవలం ఆటలకే పరిమితం కాకుండా, తమలోని సృజనాత్మకతను మరియు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణ పిలుపునిచ్చారు.
సోమవారం గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వల్లి టీచర్ పాల్గొని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ఇంగ్లీష్ భాషా ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులతో సరళమైన పదాలతో సంభాషణలు చేయించారు. అనంతరం విద్యార్థులతో నీతి కథలను చదివించి, వాటి ద్వారా లభించే నైతిక విలువల గురించి చర్చించారు.
విద్యార్థుల్లో సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో పలు అంశాలపై బోధన చేశారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...జూన్ 6వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు.
డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ వంటి కళలు.
వ్యాసరచన, డిబేట్ వంటి మేధోపరమైన పోటీలు.
క్యారమ్స్ వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 6న నిర్వహించే ముగింపు కార్యక్రమంలో, శిబిరం పొడవునా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు.
ద్వారకాతిరుమల చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ ఉచిత శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య..

- ఎమ్మిగనూరు మండలం, కె. నాగలాపురం గ్రామంలో విషాదం.
- పంట నష్టం.. తీరని అప్పులు: బలవన్మరణానికి పాల్పడిన అన్నదాత.



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు , మే 11**
అప్పుల బాధతో ఓ రైతు తన ఇంట్లో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎమ్మిగనూరు మండలంలోని ,కె. నాగలాపురం గ్రామంలో జరిగింది.
కమ్మరి రామాంజినేయులు అనే రైతు 38 ఏళ్లుగా గుర్తింపు. మృతుడికి భార్య మరియు నలుగురు పిల్లలు ఉన్నారు.
దీంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది..
అప్పులకు గల కారణం రైతు గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత భూమితో పాటు, కొంత భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు.దీని కోసం సుమారుగా 8లక్షలరూపాయలు మేరకు అప్పులు చేశాడు ప్రధాన సమస్యఏమిటి అంటే వర్షాలు అధికమవడం, లేదా తెగుళ్లు రావడం వల్ల పంట పూర్తిగా దెబ్బతిన్నది. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో పాటు తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.
పోలీసులస్పందనస్థానికులు,కుటుంబసభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బత్తల తేజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం

## బత్తల సుబ్బరాజు గారి మనవరాలు తేజేశ్వరి



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 11**
**(రైల్వేకోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**
భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 11-05-2026 ప్రత్యేక బారి అన్నదానం జరిపించి నారు వారి తాత బత్తల సుబ్బరాజు మరియు తల్లి దండ్రులు వారి అవ్వ తాతలు మరియు వారి కుటుంబ సభ్యులు జరిపించి నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఒక ప్రకటనలో తెలిపారు
ఆ దారిన వెళ్లే బాటసారులు, ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు, ఆ చుట్టూ ప్రక్క ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న ప్రతి ఒక్కరూ ఆకలి తీర్చుకున్న న్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా బత్తల తేజేశ్వరి కి ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు
ఆశ్రమం చుట్టుప్రక్కల గ్రామాల వారు ఆకలి తీర్చుకోను గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా కల్పించారు సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టినరోజు లకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకు అయిన అన్నదానం జరిపించి దలసినవారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755,9030068619,8919311024,9440883354.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram